VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

విశాలాంధ్ర

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

7 సంపుటి] విజయవాడ • 21 ఫిబ్రవరి 1959 • శనివారం [సంచిక 330

పశ్చిమ రాజ్యాల సూచనపై మాస్కో రేడియో విమర్శ

లండన్, ఫిబ్రవరి 20

జర్మనీ సమస్యపై పశ్చిమ రాజ్యాలు చేసిన రాజీ సూచనలు ఆ సమస్య పరిష్కారానికి ఏమాత్రం దోహద మిచ్చేవిగా లేవని మాస్కో రేడియో విమర్శించింది.

నల్లగొండజిల్లా రాయగిరిలో ప్రజలపై లాఠీచార్జి

హైద్రాబాద్, ఫిబ్రవరి 20

నల్లగొండజిల్లా భువనగిరికి మూడుమైళ్ళ దూరంలోవున్న రాయగిరిలోని ఆరోగ్యకేంద్రాన్ని మార్చడంపట్ల అసమ్మతిని తెలియజేయడానికి గుమిగూడిన షుమారు వెయ్యిమంది ప్రజలపై ఆటీలల పోలీసులు లాఠీచార్జి చేశారు. కొంతమంది స్త్రీలతోసహా 40 మంది గాయపడ్డారు.

రెవెన్యూఖాతాలో 37 లక్షల లోటుతో ఆంధ్ర బడ్జెట్ ప్రతిపాదన

కొత్త పన్నులు వేయబోవటం లేదని రాష్ట్ర శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రకటన

మొత్తం రాబడి 71.29 కోట్లు: మొత్తం ఖర్చు 71.66 కోట్లు

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, ఫిబ్రవరి 20

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు 1959-60 సంవత్సరపు బడ్జెట్‌ను నేడు ప్రవేశపెట్టారు. రెవెన్యూ ఖాతాలో 37 లక్షల లోటు చూపించారు. మొత్తం రాబడి 71 కోట్ల 29లక్షల 27వేలనీ, ఖర్చు 71 కోట్ల 66 లక్షల 30 వేలనీ ఉదాహరించారు. కొత్త పన్నులు వేయబోవటం లేదన్నారు.

ఈ బడ్జెట్‌లో తుంగభద్ర ఎగువ కాలువనిర్మాణానికి రు56,27,000 లు, రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి రు 25 లక్షలు, భక్తరామేశ్వరం ఆనకట్ట తలుపులు పెంచటానికి నామమాత్రంగా రు.100 లను కేటాయించారు.

రోడ్డు రవాణాసంస్థ కార్యక్రమ విస్తరణ ఫలితంగా ఇప్పటున్న 2.60 కోట్ల ఆదాయం 1959-60 లో 4.11 కోట్లకు పెరుగుతుందని ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఇవి.

ఆర్థిక పరిస్థితిని సమీక్షించి, 1959-60 సంవత్సరానికి నా బడ్జెటు ప్రతిపాదనలను నిర్ణయించటానికి ముందుగా మన రాష్ట్రంలో గడచిన కొలది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి గురించి నాటంకు మాటలకు చెప్పాలని వున్నది.

1956 నవంబరులో పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలోని తొమ్మిది తెలంగాణా జిల్లాలు చేరి ఆంధ్రరాష్ట్రం కాస్తా ఆంధ్రప్రదేశ్ అయింది. రాష్ట్రపునర్నిర్మాణం ఫలితంగా అనేక సమస్యలు తలెత్తినాయి. పరిపాలనా వ్యవస్థను సమీకరించటం, శాసనాలను సమన్వయం చేయటం, విధానాలను జతపరచటం, రెండు ప్రాంతాల్లోని పన్నుల విధానాలను సవరించటం, అన్నిటిని మించి ఉభయ ప్రాంతాలకు చెందిన సిబ్బందికి ఉద్యోగాల విషయంలో స్థిమితం కలిగేటట్లు చేయటం. ఇలాంటి సమస్యలే ఎన్నో ఎదుర్కొనవలసివచ్చింది.

అయితే వీటిలో చాలా వాటిని సంతృప్తికరంగా పరిష్కరించుకోగలిగామని చెప్పటానికి సంతోషిస్తున్నాను. కొత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడేముందు చేసుకొన్న అంగీకారం బట్టి, నాకు పూర్వం వున్న ఆర్థిక మంత్రి ఇచ్చిన మాటబట్టి, రెండు ప్రాంతాలకు విడివిడిగా ఆదాయం వ్యయాల విషయమై అంకెలు తయారు చేయబడినాయి. అయితే రెండు ప్రాంతాల ఆర్థిక విషయాలు పూర్తిగా సమన్వయం చేయబడినవి. అయితే సమన్వయ సమస్యల పరిష్కారానికి కాలం పట్టింది.

ఇందుమూలంగా రెండవ పంచవర్ష ప్రణాళిక విషయంలో అభివృద్ధి 1956-57 లో బాగా కుంటుపడింది. 1957-58 లో కూడా కొంతవరకు పరిస్థితి అలాగేవుంది. కాని ఈ ఏడాది మాత్రం పరిస్థితులు కొంత అభివృద్ధి చెందినాయి. సుమారు మూడేళ్ళ నాటి కన్న ఈనాడు రాష్ట్రపు ఆర్థికపరిస్థితి ఎంతో పటిష్టంగా వుంది.

అయినా ఫిపర్వాగావుండవచ్చునని కాదు. దేశభవిష్యత్తు, మన రాష్ట్ర భవిష్యత్తు మన ఆత్రుత్తత, దీక్షతో చేసేకృషి, త్యాగశీలత వీటిపైనే ఆధారపడివున్నాయి. ఎప్పటివలెనే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముందుకు వస్తారని, జీవన ప్రమాణాలను పెంచటానికి, నిజమైన శ్రేయోరాజ్యాన్ని ఏర్పరచటానికి చేస్తున్న జాతీయకృషిలో కాయశక్తులాపాల్గొంటారని నమ్ముతున్నాను.

1959-60 బడ్జెట్ ప్రతిపాదనల గురించి వివరించేముందు, గత సంవత్సరపు లెక్కలగురించి, ఈ ఏడాది సవరించిన అంచనాలగురించి సంగ్రహంగా సూచిస్తాను.

1957-58 నివరపు లెక్కలు

1957-58 సంవత్సరపు లెక్కలబట్టి రాబడి రూ. 62.33 కోట్లు అనీ, ఖర్చు రూ. 55,11 కోట్లు అని తెలుస్తుంది. అంటే ఆ సంవత్సరపుసవరించిన అంచనాల్లో పూహించిన రూ. 3.12 కోట్ల మిగులుకు బదులు నికరమైన మిగులు రూ. 7.22 కోట్లు ఉన్నదన్న మాట. ఈ రూ. 4.10 కోట్ల పెరుగుదలకు కారణాలు — వసూళ్ళలో రూ. 1.24 కోట్లు అధికంగా రావటం; ఖర్చులో రూ. 2.86 కోట్లు తగ్గటం.

పెట్టుబడి పద్దుక్రింద ఖర్చు: సవరించిన అంచనాలోని రూ. 24.75 కోట్లకు బదులు, 1957-58 లో మొత్తం పెట్టుబడిపద్దు ఖర్చు రూ. 25.28 కోట్లు అయింది.

ప్రభుత్వఋణం: 1957 ఏప్రిల్ ఒకటవ తేదీనాటికి రూ. 135.39 కోట్లుగా ఉన్న ప్రభుత్వఋణం 1958 మార్చి నెలాఖరుకు రూ. 150.36 కోట్లు ఉన్నది. ఈ పెరుగుదలకు కారణం - ప్రణాళిక స్కీముల డబ్బుకోసం కేంద్ర ప్రభుత్వంనుంచి క్రొత్తగా సంపాదించిన ఋణాలు.

డిపాజిట్టులు, అడ్వాన్సులు: 1957-58 సంవత్సరానికి సంబంధించిన డిపాజిట్టులు, ఇతర ఋణాలు వగైరా వ్యవహారాల నికర ఫలితం రూ. 2.31 కోట్లు తరుగు ఉంది.

రొక్కపునిల్వలు: అక్కౌంటెంట్ జనరల్ లెక్కల ప్రకారం, 1958 మార్చి 31 వ తేదీన ప్రభుత్వానికున్న రొక్కపు నిల్వల మొత్తం రూ 3.00 కోట్లు. అయితే లండన్ ట్రెస్ట్‌మినిస్టర్ బ్యాంకు అధీనంలో వివాద గ్రస్తంగా వున్న పూర్వపు హైదరాబాదు రాష్ట్రపు డబ్బు లెక్కలబట్టి తేలిన రూ. 1.41 కోట్ల జమకూడా ఈ అంకెల్లో జతపరచబడింది. మరి 1958 మార్చి 31 వ తేదీకి ఇండియా రిజర్వుబ్యాంకు నుంచి తెచ్చుకున్న రూ. 5.22 కోట్ల "ఓవర్ డ్రాఫ్ట్" ఉన్నది కూడా. కాబట్టి నిజానికి మిగింపు రొక్కపు నిల్వ రూ. 3.63 కోట్ల తరుగు అన్నమాట.

1958-59 సవరించిన అంచనాలు

రాబడి: 1958-59 బడ్జెట్ అంచనాల్లో మొత్తం రాబడి రూ. 63.66 కోట్లు ఉంటుందని అంచనా వేయబడింది. ఇందులో ప్రణాళిక స్కీముల నిమిత్తమై కేంద్ర ప్రభుత్వంనుంచి రూ. 8.40 కోట్లు గ్రాంటురూపంలో లభిస్తాయి. మిగతా రూ. 60.26 కోట్లు రాష్ట్రపు మామూలు రాబడి. సవరింపు అంచనాల ప్రకారం రాబడి రూ. 68.23 కోట్లు ఉంటుందని తేలింది.

వివరాలు:—

రాబడి రూ. 63.33 కోట్లు ప్రణాళిక పథకానికు కేంద్ర గ్రాంటు రూ. 4.40 కోట్లు

మొత్తం రూ. 68.23 కోట్లు

మామూలు రాబడిక్రింద రూ. 3.75 కోట్ల పెరుగుదల వివిధ పద్దులక్రింద బాగా వసూళ్ళు జరగటంవల్ల లభించిందని చెప్పవచ్చును. ప్రణాళిక స్కీముల సందర్భంలో అనుకున్న కేంద్ర గ్రాంటు మొత్తంలో ఒకకోటి అదనంగా లభించటానికి కారణం రూ. 80.02 కోట్లనుంచి రూ 36 కోట్లకు ప్రణాళిక వ్యయపరిమితిని పెంచటం. ఇందుమూలంగా రాబడి పద్దు విషయంలో పెరుగుదల కన్పించింది.

ఖర్చు: 1958-59 బడ్జెట్ అంచనాల్లో మొత్తం రాబడి ఖర్చు రూ. 62.87 కోట్లు ఉండగలదని అంచనా వేయబడింది. ఇందులో ప్రణాళిక స్కీములక్రింద రూ. 9.30 కోట్లు; మిగతా మామూలు ఖర్చుక్రింద రూ. 53.57 కోట్లు, సవరించిన అంచనాల్లో ప్రణాళిక ఖర్చు రూ 9.81 కోట్లు ఉంటుందని, మిగతా మామూలు ఖర్చు రూ. 54.98 కోట్లు ఉంటుందని తేలింది. కాబట్టి 1958-59 లో మొత్తం ఖర్చు రూ. 64.79 కోట్లు ఉంటుదన్న మాట.

1958-59 సవరింపు అంచనాలబట్టి, బడ్జెట్ అంచనాల తయారీ సమయంలో అనుకున్న రూ. 79 లక్షల మిగులు బదులు నికరమైన మిగులు రూ. 3.44 కోట్లు అని తేలింది.

పెట్టుబడి ఖర్చు: మొత్తం పెట్టుబడి వినియోగానికై రూ. 21.29 కోట్లు బడ్జెట్‌లో కేటాయించబడినాయి. ఇందులో రూ. 18.21 కోట్లు ప్రణాళిక స్కీములకు, మిగతా రూ. 3.08 కోట్లు ప్రణాళికకు చెందని యితర ముఖ్యమైన విషయాలకు, సవరింపు అంచనాల ప్రకారం యీ మొత్తాలు కరుసగా రూ. 21.94కోట్లు, రూ. 2.18 కోట్లు.

ప్రభుత్వ ఋణం: ఈ ఏడాది రూ. 5.49 కోట్ల ఋణం ప్రజలనుంచి సంపాదించబడింది. ప్రజలు ధారాళంగా ముందుకు వచ్చారు. ఇక ప్రణాళిక స్కీములు, ఇతర స్కీముల విషయంలో వచ్చే కేంద్ర గ్రాంటు రూ. 29.09 కోట్లు వుండవచ్చును. రిజర్వు బ్యాంకునుంచి తీసుకున్న అడ్వాన్సుల పెద్ద బకాయిలను; కేంద్ర ఋణాల దఫాలవారీ చెల్లింపులను తీర్చివేసినతర్వాత, 1958-59 లో ప్రభుత్వ ఋణంలో నికరపు పెరుగుదల రూ. 19.21 కోట్లు వుంటుంది. ఆవిధంగా 1959మార్చి ఆఖరుకు ప్రభుత్వపు ఋణం మొత్తం రూ. 16.57 కోట్లు దాకా వుంటుంది.

డిపాజిట్టులు, అడ్వాన్సులు: 1958-59 లో డిపాజిట్టులు, ఋణాలు వగైరా వ్యవహారాల ఫలితంగా రూ. 3.39 కోట్లు నికరంగా రావచ్చును.

1959-60 బడ్జెట్ అంచనాలు

ఇక 1959-60 సంవత్సరపు బడ్జెట్ అంచనాల గురించి ప్రస్తావిస్తాను. రాబడి 1959-60 అంచనాల్లో మొత్తం రాబడి క్రింద రూ. 71.29 కోట్లు జమ చూపించబడినాయి. ఇందులో రూ. 66.29 కోట్లు యిప్పటి పన్నులు వగైరాల ద్వారానూ, రూ. 5 కోట్లు ప్రణాళిక స్కీములకని కేంద్రం యిచ్చే గ్రాంట్లద్వారానూ లభిస్తాయి. ఇప్పటి పన్నులు వగైరాలద్వారా వచ్చే రాబడి సవరింపు అంచనాలోని రూ. 63.83 కోట్లకు పైగా రూ. 2.46 కోట్లు పుంటుంది. ఈ పెరుగుదల యీపద్దుల క్రింద కనబడుతుంది-రాబడిపన్నులో ప్రభుత్వవాటా (రూ 28 లక్షలు); స్టాంపులు (రూ. 16 లక్షలు); నీటిపారుదల (రూ. 24 లక్షలు); కరువుభత్యపు ఖర్చు విషయంలో లభించే కేంద్ర సహాయం (రూ. 54 లక్షలు); మిగతా పద్దులు (రూ. 43 లక్షలు).

ఖర్చు: 1959-60 బడ్జెట్‌లో మొత్తం ఖర్చుబడి పద్దుక్రింద రూ 71.66 కోట్లు కేటాయింపబడినాయి. సవరింపు అంచనాల ప్రకారం లేదిన రూ. 64.79 కోట్లకు బదులు.

వివరాలు:

1. ప్రణాళిక ఖర్చు రు. 13.75 కోట్లు.
2. మామూలు పద్దులక్రింద ఖర్చు రు. 57.50 కోట్లు.
3. రెండవ భాగపు స్కీములు (ప్రణాళికలో లేనివి) రూ. 0.41 „

మొత్తం రూ. 71.66 „

సవరింపు అంచనాల రూ. 9.81 కోట్ల నుంచి ప్రణాళిక ఖర్చు వచ్చే ఏడాదికి రూ. 13.75 కోట్లకు పెరిగింది. ఎందుకంటే మరి 1958-59 లోని రూ. 85 కోట్లు బదులు 1959-60 లో మొత్తం ప్రణాళిక వినియోగం రూ. 42.03 కోట్లకు పెంచబడింది.

మామూలు పద్దుల క్రింద ఖర్చుకు చేసిన కేటాయింపులో 1958-59 సవరింపు అంచనాల కదనంగా రూ. 2.52 కోట్లు పెరుగుదల కనబడుతుంది. దీనికి చాలావరకు కారణం జీతాల సంఘపు సిఫార్సుల బట్టి జీతాల ప్రమాణాల్లో చేసిన సవరణే.

1959-60 బడ్జెట్ అంచనాలబట్టి లోటు రూ. 37 లక్షలు ఉండవచ్చును.

పెట్టుబడి వినియోగం: 1959-60 లో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి వగైరాలకుగాను పెట్టుబడి ఖర్చుక్రింద రు. 28. 30 కోట్లు కేటాయింపబడినాయి - ప్రణాళిక స్కీములకు రు. 24.91 కోట్లు; ప్రణాళికకు చెందని ఇతర ముఖ్య విషయాలను రూ. 3.39 కోట్లు. వినియోగం క్రిందకు వచ్చే ముఖ్య విషయాలు.—

	రూ. లక్షలు.
నాగార్జునసాగర్ నీటి పారుదల ప్రాజెక్టు	... 700.00
రాజోలిబండమళ్ళింపుస్కీము	... 93 00
తుంగభద్ర ఎగువ కాల్వ	... 56 27
తుంగభద్ర దిగువ కాల్వ	... 18.28
కర్నూలు కడప కాల్వ అభివృద్ధి	... 100.00
ఇతర నీటి పారుదల స్కీములు	... 480.29
మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తిస్కీము	... 207.41
తుంగభద్ర విద్యుచ్ఛక్తి స్కీములు	... 98.08
తెలంగాణ విద్యుచ్ఛక్తి స్కీములు	... 176.13
రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ	... 25 00
రోడ్డురవాణాసంస్థ పెట్టుబడికి యిచ్చేది	... 29.83
సివిల్ నిర్మాణాలు	... 418 91
ప్రజారోగ్యపు అభివృద్ధి	94.09
భూస్వాములకిచ్చే నష్టపరిహారం	99.27
వ్యవసాయం, పరిశ్రమలు వగైరాల ఇతర అభివృద్ధిస్కీములు	225.98
ఋణాలు, అడ్వాన్సులు: 1959-60 లో కేటాయింపులు చేయబడిన ముఖ్యమైన ఋణాల అడ్వాన్సుల వివరాలు:—	
మంచినీటి సప్లయి, మురుగు పారుదల, రోడ్లు వగైరా పనులకై పురపాలక సంస్థలకిచ్చే ఋణాలు	రూ. 136.20 లక్షలు
వ్యవసాయందార్లకు అడ్వాన్సులు: (అ) అమ్మోనియం సల్ఫేట్ కోసం ఇచ్చే తక్కువగడువు ఋణాలు	లూ. 160.00 లక్షలు
(ఆ) విస్తరాల అధికం చేయటం, పంపకం స్కీములు	... 23.50
(ఇ) ఇతర తక్కావీ అడ్వాన్సులు	... 145.65
(ఈ) వ్యవసాయ ఋణాల చట్టం క్రింద ఋణాలు	50.00
చిన్న పరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకు అడ్వాన్సులు	71.00
కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ సేవా స్కీములు క్రింద ఋణాలు	... 111.72
పారిశ్రామిక గృహనిర్మాణ స్కీములకు తక్కువ ఆదాయపు వర్గాల గృహ నిర్మాణస్కీములకుఋణాలు	... 46.13
సహకార భూమి తనఖా బ్యాంకులకు తక్కువ గడువు ఋణాలు	42.00
సహకార విక్రయాభివృద్ధి పథకం క్రింద సహకారసంఘాలకు ఋణాలు	57.41

ప్రభుత్వఋణం: 1958-59బడ్జెట్ అంచనాల్లో కేంద్ర ఋణ సహాయం క్రింద రూ 20.19 కోట్లు జమ చూపబడినాయి. అలాగే పొదుపు ఉద్యమం ద్వారా, వచ్చే ఏడాది బహిరంగ మార్కెటు ఋణం ద్వారా మరొక రూ. 10.00 కోట్ల మొత్తం కూడా జమ జూపబడింది.

పంపిణీలవైపున, వివిధ ప్రయోజనాలకని కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొన్న ఋణాల చెల్లింపుకుగాను రూ. 11.91 కోట్లు కేటాయింపబడినాయి. ముఖ్యమైన అంశాలు:

	రూ. కోట్లు
1. రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీకు తక్కువగడువు ఋణాలు	2.50
2. ఋణాల అసలును సమాన దఫాలవారీగా చెల్లించటానికి	8.96
3. మద్రాసు ప్రభుత్వ ఋణపు చెల్లింపులో ఆంధ్రవాటా	0.45

ప్రణాళికపై మొత్తం వినియోగం

ఆంధ్రప్రదేశ్ రెండవ పంచవర్ష ప్రణాళికపై మొత్తం రూ. 175.74 కోట్లు ఖర్చు అవుతుంది. కాగా 1956-57 లో రూ. 24.31 కోట్లు, 1957-58 లో రూ. 31.16 కోట్లు నికరఖర్చు జరిగింది. గతంలో చేసిన పనినిబట్టి ప్రణాళికసమితి 1958-59లో రూ. 30.02 కోట్ల ప్రణాళికకు ఒప్పుకున్నది. తర్వాత రూ. 31.16 కోట్లకు ప్రణాళిక పెంచబడింది. అంటే ప్రణాళిక గడువులోని కొరదలా రెండు సంవత్సరాల్లోనూ, అనగా 1959-60, 1960-61 సంవత్సరాలలో రూ.89.11 కోట్లు ఖర్చుపెట్టవలసి వస్తుంది. తత్ఫలితంగా 1958-59, సంవత్సరపు వ్యయ పరిమాణాన్ని రూ. 35 కోట్లకుపెంచాలని ప్రభుత్వం నిశ్చయించింది. నాగార్జునసాగర ప్రాజెక్టు కేటాయింపు రూ. 7 కోట్ల నుంచి రూ. 8.50 కోట్ల వరకు పెంచబడింది. ఈ అధిక ధనం రాష్ట్ర స్వంత వనరులద్వారా సమకూర్చబడింది.

1959-60 సంవత్సరానికి రూ. 37 66 కోట్ల వార్షిక ప్రణాళికకు ప్రణాళికాసమితి ఒప్పుకున్నది. అంటే ప్రణాళిక చివరి సంవత్సరంలో ఖర్చు చేయవలసిన మొత్తం రూ. 47.61 కోట్లు ఉంటుంది. ఇంత మొత్తాన్ని చివరి సంవత్సరంలో ఖర్చు పెట్టడం కష్టంకావచ్చుననే వుద్దేశ్యంతో 1959-60 కేటాయింపులు రు. 42.03 కోట్లకు పెంచడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

	రూ. కోట్లు
వ్యవసాయ కార్యక్రమాలు	6.89
సమాజాభివృద్ధి	3 60
నీటి పారుదల	12.08
విద్యుచ్ఛక్తి	4 98
పరిశ్రమలు	2.95
రవాణా	2.11
విద్య	3.25
ఆరోగ్యం	2.77
గృహవసతి	1.12
సాంఘిక సంక్షేమం	1.63
అమోనియాపాతు	0.65
	42.03

పన్నులు, అప్పు తెచ్చుకోటం వీటి విషయంలో మన కృషి మొత్తం మీద పూర్తిగా తృప్తికరంగానే వుంది. పాత తప్పులను నిశ్శేషం చేసుకో గలిగాం. అంతేకాదు. రూ 35 కోట్ల ప్రణాళికకు కావలసిన డబ్బును రాష్ట్ర స్వంత వనరులనుంచే సమకూర్చుకో గలిగే స్థితిలో వున్నాము.

వార్షిక ప్రణాళికల విషయంలో గడచిన మూడేళ్ళకాలంలో ప్రతి సంవత్సరమూ రాష్ట్రపువాటా పెరుగుతూవున్న ప్పటికి, రాష్ట్రప్రణాళికకు ఋణాలు, గ్రాంటుద్వారా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సహాయం మాత్రం ఒకే స్థాయిలో, ఏడాదికి సుమారు 19 కోట్లు వుంటుంది. వచ్చే ఏడాది ప్రణాళికకు మొత్తం వనరులు రూ 38.42 కోట్ల వరకు వుండగలవు. మరి 1959-60 కి బడ్జెట్‌లో ప్రణాళిక ఖర్చుకు రూ. 42.03 కోట్లు కేటాయింపబడినాయి. అంటే, వచ్చేసంవత్సరం జరిగే ప్రణాళిక ఖర్చుకు కావలసిన వనరులో మొత్తం మీద రూ 3.61 కోట్లు తరుగు వుంది. ఇందులోకొంతభాగాన్ని ప్రయాణీకులమీద, సరుకులమీద వేసేపన్నుల చేటు విధానంలో చేయాలనుకుంటున్న మార్పుల ద్వారా వచ్చే ఆదాయం ద్వారా సర్దుకోవచ్చు. దీనికి సంబంధించిన బిల్లు ఒకటి శాసన సభ పరిశీలనలో వున్నది. ఇందువలన వచ్చే ఏడాది రూ. 75 లక్షలు రావచ్చును. ఇక మిగతా కొరదలాను ఇతర విధానాల ద్వారా పుచ్చుకోవాలి.

1958-59 సంవత్సరం లండన్ వెస్ట్ మినిస్టర్ బ్యాంకులోని

(మిగతా 2 వ పేజీలో)

పార్లమెంటు సభ్యుల హక్కును నంబూద్రిపాద్ భంగపర్చలేదు

లోక్‌సభ హక్కులకమిటీతీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

కేరళముఖ్యమంత్రి శ్రీనంబూద్రిపాద్ గత నవంబరులో దేశ స్వసహకారాలమంత్రి పండితపంత్‌కు తంతినివ్వడంలో సభలోని ఏ ఒక్క సభ్యునివల్లా దురుద్దేశ్యాన్ని ఆపాదించలేదని లోక్‌సభ హక్కుల సంఘంవారు తమ అభిప్రాయాన్ని నెలిబుచ్చారు.

శ్రీ నంబూద్రిపాద చర్యపై లోక్‌సభా హక్కుల కమిటీ అధ్యక్షుడు సర్దార్ హుకుమ్‌సింగ్ తన కమిటీ నివేదికను నేడు లోక్‌సభకు సమర్పించారు.

శ్రీ నంబూద్రిపాద్ చర్య సభాహక్కులకు ఎలాంటి భంగాన్ని కలిగించనందున ఈ విషయంలో ఎలాంటి చర్య తీసుకో నవసరం లేదనికూడా ఆ కమిటీ లోక్ సభకు సిఫారసు చేసింది.

శ్రీ నంబూద్రిపాద్ వ్రాసిన లేఖ, పంపినతంతి సభా హక్కులకు భంగం కలిగించినదని గత సమావేశంలో శ్రీ యమ్. ఆర్. మసానీ ఒకహక్కుల

(మిగతా 4 వ పేజీలో)

కాంగ్రెస్ నుండి మరొక సభ్యుని రాజీనామా

హైదరాబాద్, ఫిబ్రవరి 19

కృష్ణాజిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు శ్రీ సి. రామకోటయ్యగారు కాంగ్రెస్ నుండి రాజీనామా ఇచ్చి డెమోక్రటిక్ పార్టీలో చేరారు. వీరు కంకిపాడుని యోగిన వర్గంనుండి ఎన్నికయ్యారు.

దీనితో శాసనసభలో డెమోక్రటిక్ పార్టీ సభ్యత్వం 30 కి పెరిగింది. (వి. వి.)

శాసనసభ కార్యక్రమాల సలహాసంఘం

హైద్రాబాద్, ఫిబ్రవరి 17

ఆంధ్ర శాసనసభ కార్యక్రమాల సలహా సంఘంలో వుండే సభ్యుల పేర్లను స్పీకర్ శ్రీ కాశీశ్వరరావుగారు ప్రకటించారు. ఈ సంఘానికి స్పీకర్ అధ్యక్షులుగా వుంటారు. తక్కిన సభ్యుల పేర్లిని:

సభానాయకుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి, ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి, డెమోక్రటిక్ పార్టీనాయకుడు శ్రీ నుర్రి వెన్నారెడ్డి శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (సోషలిస్టు) శ్రీ పి. నరసింగరావు, (సోషలిస్టు) శ్రీ టి. వి. రాఘవులు (కాంగ్రెసు.)

విజయవాడ నడిబజారులో పగలే హత్యా ప్రయత్నం

కమ్యూనిస్టు కార్యకర్త నక్కా సూర్యనారాయణ, రైల్వేవర్కర్ ఫ్రాన్సిస్‌లపై దుండగుల దాడి

విజయవాడ, ఫిబ్రవరి 20

నిన్న సాయంత్రం ఏలూరు రోడ్డు మీదనున్న అరండల్‌పేటలో కమ్యూనిస్టుపార్టీ అరండల్‌పేట శాఖ కార్యదర్శి శ్రీ నక్కా సూర్యనారాయణగారిని, రైల్వే వర్కర్ శ్రీ ఫ్రాన్సిస్ గారిని నడివీధిలోనే కొందరు హత్య చేయడానికి యత్నించారు. ఇద్దరినీ కర్రలతో బాది కత్తులతో పొడిచారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడిన వీరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

పోలీసులు ముగ్గురి దుండగులను నిన్నసాయంత్రమే అరెస్టుచేశారు.

నిన్న సాయంత్రం షుమారు 5-30 గంటలకు శ్రీ నక్కా సూర్యానారాయణగారు పార్టీనిధి వసూళ్ళ నిమిత్తం తిరుగుతూవుండగా దారిలో ఆయన స్నేహితుడు ఫ్రాన్సిస్ కలిశారు. ఉభయులూ ఏలూరురోడ్డునే సైకిళ్లపై వెళ్లుచుండగా దోర్భల శేషాద్రిశాస్త్రి వీధి దగ్గరలో నక్కా సూర్యనారాయణగారిపై అకస్మాత్తుగా కూనపరెడ్డి తాతయ్య (పానకాలరావు), కూనపరెడ్డి కోటేశ్వరరావు, కూనపరెడ్డి హనుమంతరావు, పొత్తపూరధి, తాతయ్య ఫ్రాన్సిస్‌న్నూ, యింకా కొంతమంది పైబడి కర్రలు విరగదీసి నడిబజారులో నున్న ఎలెక్ట్రికల్‌పోల్ పోర్టుతీగకు కట్టివేసి కర్రలతో తీవ్రముగా కొట్టి, కత్తితో పొడిచారు. ఇందుకు అడ్డుముగా వెళ్ళిన ఫ్రాన్సిస్‌ని కూడా కత్తితో పొడిచారు. యిద్దరకూ పేగులు బయటకు వచ్చాయి. గవర్నమెంటుఆసుపత్రిలోవారుచేర్చబడ్డారు. యిద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

సూర్యనారాయణగార్ని కొట్టాలని మూడు దళాలుగా వైవారి ముఠాలు మూడు సందులలో కాపలావేసిశారు. ఈ ఘటన మొదటి వీధిలోనే జరిగినందున మిగిలినవారంతా పారిపోయారు.

నిన్న సాయంత్రం 6-30 గంటలకు పట్టణ డి. యస్. పి. గారి నాయకత్వాన 4 సెం. పోలీసు స్టేషన్ సబ్ యిన్స్‌పెక్టరు, పట్టణ సర్కిల్ యిన్స్పెక్టర్ మరి కొంతమంది పోలీసుల సహాయంతో తాళములు వేయబడిన తాతయ్యయింటి తాళములను బ్రద్దలుకొట్టి యింటిలో దాగుకొనివున్న తాతయ్యను, ఒక క్లీనర్‌న్నూ, కోటేశ్వరరావును అరెస్టుచేసి తీసుకు వెళ్ళారు. మిగిలిన యిద్దరు పరారీలో వున్నారు.

ఈ దారుణ హత్యాప్రయత్నం తెలియగానే రెండువేలమంది జనాభా ఏలూరు రోడ్డుపై చేరారు.

నక్కా సూర్యనారాయణగారిని ఆసుపత్రికి తీసుకొనివెళ్లగా ఆయనను చూడటానికి వందలాది ప్రజలు ఆసుపత్రికి కూడా వెళ్ళారు.

విజయవాడ పట్టణంలో నడివీధిలో పగలే ఇలాంటి దారుణ హత్యాప్రయత్నం జరగడంతో ప్రజలంతా భీతాహులుగా వున్నారు.

శ్రీ రంగా రాజీనామా

పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సభ్యత్వానికి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

వ్యవసాయ సంస్కరణలకు సంబంధించిన నాగపూర్ కాంగ్రెసు తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్న దృష్ట్యా ప్రొఫెసర్ రంగా కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

నేడే చూడండి రాజమండ్రి-విజయ వంతముగానడుచుచున్న విజయలో

మోహన్ పైగల్స్

లాజ్ వంతి

(హిందీ)

నర్గిస్, బిరాజ్ సహాని, బేబీనాజ్ రాధాకిషన్

మనస్సు కరగించే కదుంబ గాథ!
ఉద్రాంతిలారించే రసవత్తర సన్నివేశాలు!
మేను పులకరించే అపూర్వగాథ!

శ్రీ. తన జీవితంలో ఎదుర్కొవలసిన ఎన్నో భయంకర సంఘటనలు మనో బలంతో ఎలా జయిస్తుందో చూచి తెలుసుకోండి!

త్వరలో ఇతర కేంద్రాలలో ఎదురు చూడండి

— చక్రమియా రిలీజ్.

విశాలాంధ్ర
శనివారం 21-2-1959

భూసంస్కరణల గమ్యం ఏది?

రేపు సంవత్సరాంతం లోపుగా నాగపూర్ కాంగ్రెస్ ఆదేశానుసారం సమగ్ర భూ-సంస్కరణలబిల్లును ప్రవేశపెడతామని రెవిన్యూ శాఖా మంత్రి శ్రీ కళా వెంకట్రావు గారు శాసనసభలో చెప్పారు. ఏదో ఒక బిల్లు రాకపోతుందనేది కాదు నేడు ప్రజల్లోగల ఆందోళన. ఆ బిల్లు యిచ్చే ప్రయోజనం ఏపాటిది అనేదే వారికి కలుగుతున్న పెద్ద సందేహం.

ఆంధ్రదేశమంతటా కమ్యూనిస్టుపార్టీ ఆదేశానుసారం జరుగుతున్న భూసంస్కరణల వారం ముగింపుకు వచ్చింది. ఈ సందర్భంలో జరిగిన యాత్రాదళాలలో వేలకొలదీ వ్యవసాయ కార్మికులు, రైతులు పాల్గొన్నారు. వందల కొలదీ గ్రామాలను కాలినడకను పర్యటించారు. భూసంస్కరణల ఆవశ్యకతను గురించి చర్చలద్వారానూ, ఉపన్యాసాలద్వారానూ లక్షలకొలదీ ప్రజానీకాన్ని మేల్కొలిపారు. అనేకచోట్ల యితర పార్టీలకు చెందిన అభ్యుదయకాముకులు యీ కార్యక్రమానికు పూర్తిగా చేయూతనిచ్చారు. ప్రజలు యాత్రాదళాలను ఆప్యాయంగా ఆదరించి ఆతిథ్యమిచ్చారు. కాని అందరూ అడుగుతున్నది ఒకే ప్రశ్న. భూసంస్కరణలకు ఏమి ప్రాముఖ్యమున్నదనేదిగాదు, "దున్నుకునేవాడికి భూమిచ్చే" విధంగా కాంగ్రెసు ప్రభుత్వం ఆ సంస్కరణలను తెస్తుందా అనేదే ఆ ప్రశ్న.

ఈ ప్రశ్నను వేస్తున్నవారు ప్రజలు. కాని ఇది ఉత్పన్నమైనది ప్రదేశ్ ప్రభుత్వ పోకడవల్లనే. కౌలుదార్ల రక్షణ చట్టం ఆంధ్ర ప్రాంతంలో వున్నది. మేనెలతో దీనికి కాలం తీరుతుంది. దీన్ని మరొక సంవత్సరం పొడిగించకపోతే "అసంఖ్యాక కౌలుదార్లు" భూముల నుండి తరిమివేయబడతారని రెవిన్యూ శాఖా మాత్యులు చెబుతున్నారు. సరళంగా చెప్పాలంటే యిది శుద్ధ అసత్యం. కౌలుదారుల చట్టం వున్నమాట వాస్తవమే. కాని అది అమలుజరిగి కౌలుదారులకు రక్షణ యిస్తున్నమాట అబద్ధం.

తెలంగాణాలో గరిష్ట పరిమితిచట్టం నాలుగు సంవత్సరాలుగా వున్నది. ఆ "విప్లవ" సంస్కరణను అమలు జరపడానికి యిన్ని సంవత్సరాలుగా పూనుకున్నది ఒక్క ఖమ్మం జిల్లాలోనే. అదీ భూపంపకరూపంలో జరిగింది శూన్యం. ధాదాపు లక్ష యకరాలు మిగులుతుందనుకుంటే ఇప్పుడు దాంట్లో 16 వ వంతు కూడా లేదంటున్నారు.

1957 సెప్టెంబరులో ప్రదేశ్ ప్రభుత్వం ఇరవై యకరాలపైబడిన వారంతా మూడు మాసాల్లో లెక్కచెప్పాలని ఆదేశించింది. లేకపోతే శిక్షిస్తానని అదరించింది. ఈ హెచ్చరికను తీసుకొని సామాన్యంగా వాటాకు ఇరవై యకరాలకు మించని పద్ధతిని భూస్వాములు పంపకాలు చేసుకున్నారు. బినామీ ట్రాన్సఫర్లు చేశారు. మిగిలిన భూమిని చాలావరకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. ఈ తంతు అంతా దాదాపు ఆ మూడు మాసాల్లోనే జరిగిపోయింది. కాని, వున్న వ్యవధి ఆ మూడు మాసాలే గాదు; ఇప్పటికి సంవత్సరన్నర. శ్రీ కళా వాగ్దానం ప్రకారం యీ సంవత్సరాంతానికి ఆ వ్యవధి రెండు సంవత్సరాల మూడుమాసాలు అవుతుంది. కనుకనే "దున్నుకునేవారికి భూమి ఎక్కడ?" అనే ప్రశ్న ఉదయిస్తున్నది.

కాగితాల ఖర్చుకు మినహా విలువలేని చట్టాలుకాదు కావలసింది. సమాజ మెదుక్కుంటున్న క్లిష్ట సమస్యలను పరిష్కారం చేయకలిగిన నిజమైన వ్యవసాయ సంస్కరణ చట్టమే నేడు అవసరం.

జనాభాలో ముప్పాతిక పాళ్ళు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. అందులో 40 శాతానికి ఏమాత్రం భూమి లేదు. సంవత్సరంలో సగం కాలంకంటె పనిలేదు. భూవసతి వున్నవారిలో నూటికి 85 మంది చాలీ చాలని అయిదెకరాల వారే. వీరందరి కొనుగోలు శక్తిపై ఆధారపడినవే అనేక వృత్తులు, పరిశ్రమలు. వీరందరికీ సంబంధించిన భూసమస్యను పరిష్కరించకుండా ఏ సమస్యనూ కాంగ్రెసు ప్రభుత్వాలు పరిష్కరించలేవు. దున్నుకునేవారికి భూమి యివ్వకుండా ప్రజలకు ఉత్సాహమూరాదు. మన పంటలూ పరిశ్రమలూ అభివృద్ధికి రావు. ఈ దృష్ట్యా కాంగ్రెసు ప్రభుత్వం కదులుతుందా అనేదే సమస్య.

నిజంగా ప్రభుత్వం సమగ్ర భూసంస్కరణలు తేవాలనుకుంటే అది ప్రభుత్వ కార్యకలాపాల్లో అనేక విధాలుగా ప్రతిబింబించాలి. పేదలకే బంజర్ల పంపకంజరగాలి. లంకభూముల్లో ఏభాగాన్నీ ప్రభుత్వం వేలానికి పెట్టకుండా కౌలుదారీ సహకార సంఘాలకు పట్టాలివ్వాలి. పోరంబోకుల ఆక్రమణలపై పెనాల్టీలు పోవాలి. వ్యవసాయ కార్మికుల ఇళ్ళస్థలాల సమస్యను పరిష్కరించాలి. కనీస కూలి నిర్ణయం జరగాలి. కొద్దిపాటి భూవసతి గలవారిపై పన్నులభారం తొలగాలి. డిపోల ద్వారా సరసమైన ధరలకు ఆహారం ప్రజలకు అందాలి. వ్యవసాయపరికరాలు, ఎరువులు, ప్రభుత్వ అప్పులు సామాన్యులకు అందాలి. ఇవన్నీ కలిస్తేనే వ్యవసాయ సంస్కరణలకు సమగ్రరూపం వస్తుంది. వీటన్నిటికీ కీలకం దున్నుకునేవారికి భూమి చ్చే సంస్కరణ. ఆ సంస్కరణ తేవడానికి కాంగ్రెసు ప్రభుత్వం పూనుకుంటుందా? అయితే యిప్పటికే దశాబ్దం గడిచింది గదా! కాగా యీ సంవత్సరం మే-జూన్‌లలో కూడా తీరికలేదు కనుక డిసెంబరులో దానిసంగతి చూస్తామనే సమాధానం ఏమిటి? ఈ సమస్యా పరిష్కారానికి కూడా తీరికలేకుండా ప్రభుత్వంచేయబోయే మరొక ఘనకార్యం ఏమిటి?

వ్యవసాయ సంస్కరణల వార యాత్రలతోనే పనిపూర్తి కాలేదు. వ్యవసాయ కార్మికులు, రైతులు, కౌలుదార్లు, భూస్వాములు వారులు, మన ప్రతి కుటుంబాన్ని స్వయంగా కలుసుకొని, ఒక వాస్తవ ప్రణాళికను తయారు చేస్తాడు. ఈ మచ్చు స్కీము వల్ల పొందిన అనుభవంబట్టి సరైన విధానాలను రూపొందించి, వాటిని విస్తారంగా అమలు జరపటానికి వీలు కాగలదు.

ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగ వివరాలు

(1వ పేజీ తరువాయి)

రూ. 1.41 కోట్లతోసహా రూ. 3.00 కోట్ల లెక్కల నిల్వతో ఆరంభమైంది. రిజర్వు బ్యాంకు ఇచ్చిన రూ. 5.22 కోట్ల ఓవర్‌డ్రాఫ్ట్ ఒకటి 1958 ఏప్రిల్ 1వ తేదీన ఉన్నది. కాబట్టి 1958-59 సంవత్సరానికి ప్రారంభంలో నికరపు రొక్కపు నిల్వ రూ. 3.63 కోట్ల తరుగులో వున్నది. 1958-59 సవరింపు అంచనాలబట్టి రాబడి మిగులు రూ. 3.44 కోట్లు. పెట్టుబడి పద్దులో తరుగు రూ. 1.87 కోట్లు అని తెలుస్తోంది. అంటే మొత్తము మిగులు రూ. 1.91 కోట్లు. ప్రారంభపు నిలవతో దీనిని జతపరిస్తే పెట్టిమినిస్టర్ బ్యాంక్‌లో ఉన్న డబ్బుతో సహా. 4.91 కోట్ల లెక్కల నిలవటతో సంవత్సరం ముగుస్తుంది. రొక్కపు నిలవ విషయంలో అభివృద్ధికి కొంతవరకు కారణం 1958-59 లో వచ్చిన రూ. 3.44 కోట్ల రాబడి మిగులు.

దిగువ పేర్కొన్న వ్యవహారాల ఫలితంగా రూ. 2.19 కోట్లు తరుగు లెక్కల నిల్వలో 1959-60 సంవత్సరం ముగియవచ్చును.

	రూ. కోట్లు.
1-4-1959 న ప్రారంభపు నిల్వ	4.91
రాబడి	71.29
ఖర్చు	71.66
లోటు	0 37
బహిరంగ మార్కెట్టు ఋణం	6.00
ఇతర ఋణాలు	24.19
డిపాజిట్లులు వగైరాల ద్వారా నికర వసూళ్ళు	5.48
మొత్తం రాబడి -	35.67
కేటాయింపులు	
పెట్టుబడి ఖర్చు	28.20
ఋణాల చెల్లింపు	11.91
ఋణాలు, అడ్వాన్సులు	2.19
మొత్తం -	42.40

జాతి పునర్నిర్మాణం పొందాలని తహ తహలాడే అన్ని పార్టీల దేశభక్తులూ యీ ఆందోళనను కొనసాగించాలి. దున్నుకునేవారికి భూమి దక్కే విధంగా గరిష్ట పరిమితి, కౌలుదారీ రక్షణ నిర్ణయాలు బరిగీటట్లూ, యీ చట్టాలను త్రోసిపుచ్చడానికి జరిగిన పంపకాలు, ట్రాన్స్‌ఫర్లు రద్దయ్యేట్లూ వత్తిడి తేవాలి. ఇదొక మహోద్యమంగా కొనసాగితేనే ఫలితం వుంటుంది. మన సమస్యలు పరిష్కారం అవుతాయి.

పెట్టుబడి పద్దులో లోటు	6.73
మొత్తం లోటు	7.10

లండన్ పోస్ట్ మినిస్టర్ బ్యాంకుకు చెందిన రూ. 1.41 కోట్లు వెంటనే ఉపయోగానికిరావు. ఈ మొత్తాన్ని రూ. 4.91 కోట్ల ప్రారంభపు నిల్వ నుంచి మినహాయిస్తే 1960 మార్చి ఆఖరుకు నికరంగా ముగింపు నిల్వ రూ. 3.50 కోట్ల తరుగులో వుంటుంది.

మరి ఈ తరుగును 1959-60 సంవత్సరములోనే నిశ్శేషం చేసుకోవాలి. ఎందుకంటే వచ్చే ఏడాదికి ఈ తరుగును బరగనిస్తే, ప్రణాళిక చివర సంవత్సరంలో ప్రణాళిక కొరదలా ఖర్చుకావలసిన వసతులను తగ్గించుకోవలసిన దుష్ఫలితం దాపరిస్తుంది.

సమాజ వికాసం

1952-53 నుంచి రాష్ట్రంలో అమలు జరుగుతున్న సమాజ వికాస కార్యక్రమంమెహతాబృందంనిఫార్సుల ఫలితంగా 1958-59 లో మార్పు చెందింది. జాతీయ విస్తరణసేవ, సమాజ వికాసం, తీవ్రాభివృద్ధికి అనంతర దశ వీటి స్థానే ఈ మండలాలకు రెండు దశలు మాత్రమే వుంటాయి - ఒకటవ దశ, రెండవ దశ. ఒక్కొక్కదశ అయిదేళ్ళపాటు వుంటుంది. ఒకటవ దశకు సవరించిన కేటాయింపు రూ. 12లక్షలు, రెండవదశకు రూ. 5 లక్షలు వుంటుంది. ఈసవరించిన విధానం ప్రకారంఆంధ్ర ప్రదేశ్‌లో 285మండలాలుఉంటాయి. విస్తరణకు పూర్వపువి 26, పాతరకపు సమాజ వికాసపువి 39; ఒకటవ దశవి 130; రెండవ దశవి 86, కొండజాతుల ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన బహుళార్థ సాధక ప్రాజెక్టులు 4. ఈ మండలాలు రాష్ట్రపు మొత్తం విస్తీర్ణంలోసుమారు సగంమేర వున్నాయి. గ్రామాల్లో 59 శాతం, గ్రామీణ జనాభాలో సుమారు 68 శాతానికి ఈ మండలాలు వర్తిస్తాయి. 1963ఆఖరుకు రాష్ట్రంలో మొత్తం 447 మండలాలు ఉంటాయి. ప్రణాళిక తయారీకి, అభివృద్ధికి అవి ప్రాతిపదికలుగా వుంటాయి. వచ్చే 1959-60 సంవత్సరంలో విస్తరణకు పూర్వపు మండలాలను మరొక 36 ప్రారంభించాలనివుంది. ఇలాంటి ఇప్పటి 26 మండలాలకు ఒకటవ దశ మండలాలుగానూ, 21 సమాజ వికాస మండలాలను, 38 రెండవ దశ మండలాలుగానూ మార్చాలని వున్నది.

స్థానిక అభివృద్ధి పనుల కార్యక్రమం రూ. 35.35 లక్షల కేంద్రసహాయంతో 1958-59 లో కూడా కొనసాగించబడింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సప్లయి కేటాయింపుకే ఈ పనులు పరిమితమై వుండాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది.

"ప్రతి కుటుంబానికి ఒకప్రణాళిక" అనే స్కీము జిల్లాకు ఒక గ్రామంలో అమలు జరుపబడుతుంది. సుశిక్షితుడైన గ్రామ సేవకు ఒకని పూర్తి అజమాయిషీలో వుంటుంది ఈ గ్రామం.

రోడ్డురవాణా సంస్థ

1958 జనవరి 11వ తేదీన స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ రాష్ట్ర రోడ్డురవాణాశాఖ చేసేపనిని తన చేతుల్లోకి తీసుకొన్నది. 1958 జనవరి 11వ తేదీన ఆర్. టి. సి. పెట్టుబడి ధనం రూ. 1.99 కోట్లు అని తాత్కాలికంగా నిర్దేశించబడింది. ఆ తర్వాత రాష్ట్రప్రభుత్వం ఈ సంస్థ పెట్టుబడి ధనానికి రూ 49 లక్షలు చేర్చింది. ఇందుకై వచ్చే ఏడాది బడ్జెట్‌లో రూ. 29.83 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ సంస్థ పెట్టుబడి ధనంలో నాల్గవ వంతు డబ్బును సమకూర్చటానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్నదికూడా. ఈ ఏడాది పెట్టుబడిలో తమ వాటాక్రింద కేంద్ర ప్రభుత్వం రూ. 50 లక్షలను మంజూరు చేసింది. కొంత భాగంగా వచ్చే ఏడాది ఇంకా సమకూర్చవచ్చును.

ఆర్. టి. డి. నుంచి 549 బస్సులను ఈ సంస్థ తీసుకుంది. అప్పుడే 100 క్రొత్త బస్సులను కొన్నది. మరొక 100 క్రొత్తబస్సులకు పెట్టిన ఆర్డర్లు అమలు అవుతున్నాయి.

ఆంధ్ర ప్రాంతంలో రోడ్డురవాణాను జాతీయం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం ప్రకారం, ఈ సంస్థ 1958 ఏప్రిల్ 1వ తేదీ నుంచి కృష్ణాజిల్లాలో కొలది మార్గాలను తీసేసుకొంది. ఈ మార్గాల్లో తృప్తికరమైన విధంగా రవాణా సౌకర్యాలను కలిగిస్తోంది. విజయవాడ, బందరు, సికింద్రాబాద్లో ఇప్పుడు నిర్మిస్తున్న బస్సు డిపోలను పూర్తిచేయటానికి, అదనంగా ఏలూరు, గుంటూరుల్లో డిపోలు నిర్మించటానికి, రూ. 1 కోటి ఖర్చుతో 200 అదనపు బస్సులను 1959-60 లో కొనటానికి ఈ సంస్థ ఉద్దేశించింది.

1959-60 కి ఈ సంస్థ చేసుకొన్న బడ్జెట్ ప్రకారం అదనంగా 124 లక్షల మైళ్ళమేరకు బస్సులు తిరుగుతాయి. ఇందుమూలంగా 1958-59 లో రూ. 2.60 కోట్లుగావున్న మొత్తం ఆదాయం 1959-60 లో రూ. 4.11 కోట్లు వుంటుంది. నిర్వహణ ఖర్చులు, వడ్డీపోగా నికర సంపాదన ఈ ఏడాదిలో వచ్చిన రూ. 22 లక్షలనుంచి వచ్చే ఏడాది రూ. 47 లక్షలకు పెరుగుతుంది.

రాష్ట్ర ఆర్థిక సంస్థ ('స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్')

పూర్వపు ఆంధ్ర, హైదరాబాదు రాష్ట్రాల ఆర్థిక సంస్థలను ఐక్యం చేయటం మూలంగా 1956 నవంబరు 1వ తేదీన ఏర్పాటైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థకు ఆమోదింపబడిన పెట్టుబడి ధనం రూ. 4 కోట్లు ఉన్నది.

ఈ సంస్థ 1958 డిసెంబరు 1వ తేదీ వరకు రూ. 1.41 కోట్లు ఋణాలుగా మంజూరు చేసింది. 98 పారిశ్రామిక సంస్థలకు రూ. 67 లక్షలను అప్పుడే ఇచ్చింది.

ఈ సంస్థ విధించే వడ్డీరేటు 6½ శాతం అయితే ఇచ్చిన డబ్బును, వడ్డీని గడువు పెట్టిన తేదీలనాటికి ఇచ్చివేస్తే ½ శాతం మురకా వుంటుంది.

1958 - 59 సంవత్సరంలో ఈసంస్థ మొత్తం సంపాదన రూ. 7.25 లక్షలుంటుందని అంచనా వేయబడింది. ఇందులో రూ. 4.00 లక్షలు నిర్వహణ ఖర్చులకు, పన్నులకు, నిలవలకు వినియోగింపబడుతాయి. ఇక రూ. 3.25 లక్షలు మిగులు వుంటుంది. పూచీపడిన కనీస డివిడెంట్ 3½%ను సంస్థచెల్లించగలిగేందుకుగాను ప్రభుత్వం రూ.2.00 లక్షల 'సబ్సిడీ' ఇస్తుంది.

ప్రభుత్వ ఋణభారం

1959 మార్చి నెలాఖరుకు ప్రభుత్వ ఋణ బాధ్యత రూ. 169.57 కోట్లదాకా వుంటుంది. 1959-60 కి లభించే కేంద్ర సహాయం రూ. 20.19 కోట్లు ఉంటుందని అంచనా వేయబడింది. పాడుపుద్యమం, బహిరంగ మార్కెట్ ఋణాల ద్వారా రూ. 10 కోట్లు రావచ్చును. కేంద్ర ప్రభుత్వం వద్ద రాలకు ఋణాల చెల్లింపు నిమిత్తమై రూ. 11.91 కోట్ల మొత్తం కేటాయింపబడింది. ఈవిధంగా ప్రభుత్వ ఋణబాధ్యత 1959-60 లో మరొక రూ. 18.28 కోట్లు పెరిగేట్టువుంది. 1960 మార్చి ఆఖరుకు రూ 187.85 కోట్లు వుంటుంది. 1959-60బడ్జెట్‌లో ప్రభుత్వ ఋణం వడ్డీకి గాను కేటాయింపు రూ. 6.06 కోట్లకు పెరిగింది.

ప్రజల ప్రాథమిక అవసరాల విషయంలో మన బాధ్యతలు మాత్రం పెరిగిపోతున్నాయి. కాని వసతులు పెరుగుతున్నట్లు లేదు. మనకు కేటాయించిన విషయాలను గురించి పన్నులు వేయటంలో ఇంచుమించు ఊపిరాడని స్థాయిని చేరుతున్నామని అనిపిస్తుంది. చాలా వెసులుబాటున్న వసతులు గల కేంద్రప్రభుత్వం, రాష్ట్రాలకు ఇంకా ఎక్కువగా సహాయం చేయాలి. ఈసారి చేయబోయే ఆర్థిక విచారణసంఘం ఈ విషయాన్ని బాగాక్షుణ్ణంగా పరిశీలించగలదని, కేంద్ర ఎక్సైజు డ్యూటీలకు వర్తించే అన్ని విషయాల సందర్భంలోనూ ఇంకెక్కువ వాటాను కేటాయించ గలదని నమ్ముతున్నాను.

పొదుపు ఉద్యమం

1958-59 సవరింపు అంచనాల్లో చిన్న పొదుపు ఉద్యమం క్రింద రూ. 3.41 కోట్ల మొత్తం జమచూపబడింది. ఇందులో రాష్ట్రానికి రావలసిన కత సంవత్సరాల బకాయిలక్రింద రూ. 1.66 కోట్ల మొత్తం చేర్చబడింది. ఇప్పటి వసూళ్ళ మూలంగా సుమారు రూ. 1.75 కోట్లు రావచ్చును. ఇదే మంత సంతృప్తికరమైన విషయంకాదు. 1958-59 లో మొత్తం రూ. 9.25 కోట్లు వసూళ్ళు కావలసివుంది. కాని ఇప్పటికి సుమారు రూ. 3.5 కోట్లు వసూలైనాయి.

పొదుపు ఉద్యమం విషయంలో గౌరవ సభ్యులందరి సహాయాన్నితో డ్పాటును అర్థించ సాహసిస్తున్నాను. వారి అమూల్య సూచనల కోసం ఎదురు చూస్తున్నాను.

హరిజనులు, వెనుకబడిన వర్గాలు వగైరాల సంక్షేమాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం తలపెట్టే వివిధ కార్యక్రమాలకు గాను స్థాయీ బడ్జెట్‌లో రూ. 1.81 కోట్ల మొత్తం, రెండవభాగపు స్కీములక్రింద రూ. 10 లక్షలు 1959-60 బడ్జెట్ అంచనాల్లో కేటాయించబడినవి. ఈఏడాది బడ్జెట్ కేటాయింపు రూ. 1.3 కోట్లు మాత్రమే.

పొదుపు సంఘం

గత సంవత్సరం ఏర్పాటు చేసిన పొదుపు సంఘం చేసిన సిఫార్సులను బట్టి ఏడాదికి సిబ్బంది ఖర్చు విషయంలో రూ. 33.70 లక్షలు ఆదా అవుతాయి.

ఈ సంఘం మిగతా శాఖాధిపతుల ఆఫీసుల పరిశీలనను రెండుమూడు నెలల్లో పూర్తిచేస్తుంది. జిల్లా ఆఫీసుల పరిశీలన కూడా ఆరంభమైంది. నూచనలు త్వరలో ప్రతిపాదించబడతాయి. ఆఫీసు విధానాల సంస్కరణ, ప్రభుత్వ ఆఫీసుల్లో సామర్థ్యాన్ని అభివృద్ధి పరచటం, ఖర్చులో దుబారాను నివారించటం, అన్ని స్థాయిల్లోని అధికారులకు ఇంకెక్కువ ఆఫీసు అధికారాలను, ఆర్థిక అధికారాలను ఇవ్వటం - వీటికి సంబంధించిన వివిధ సూచనలను ఈ సంఘం నిశితంగా పరిశీలిస్తోంది.

క్రీడాసంఘము

రకరకాల ఆటలను ప్రోత్సాహపరచేందుకై ఒక క్రీడా సంఘం ఏర్పాటు చేయబడింది. ఈ నగరపు సాంప్రదాలకు, అవసరాయాలకు అనుగుణంగా వుండే ఒక పెద్ద క్రీడా రంగస్థలాన్ని, జాతీయ నాటక రంగాన్ని నిర్మించటానికి వీలుబట్టి కాల క్రమేణ పూనుకోవాలని వున్నది.

పనినిబట్టి వేతనం పొందేవారికి కరువుభత్యం

కరువు భత్యం పబ్లిక్ వర్క్సు శాఖ ఇతర శాఖలకుచెందిన "పనినిబట్టి వేతన, పొందే" (వర్క్ ఛార్జిడ్ ఎస్టాబ్లిషుమెంట్) సిబ్బందికికూడా కరువుభత్యంలోని అడ్‌హాక్ పెరుగుదలను మంజూరు చేయటానికి ప్రభుత్వం నిశ్చయించిందని చెప్ప సంతోషిస్తున్నాను.

నిర్బంధ ప్రాథమికవిద్య

నిర్బంధ ప్రాథమిక విద్యను తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపజేయాలని సూచింపబడింది. దీనికి సంబంధించిన ఆర్థిక వికరాలను, కార్యక్రమాన్ని దఫాల వారీగా ఏర్పాటుచేసే విషయం గురించి వికరాలకు విద్యాశాఖ తయారుచేస్తోంది. కావలసిన ఖర్చును గురించి నిర్దిష్టమైన అంచనా లేకపోవటం మూలంగా, 1959-60 లో బడ్జెట్ నామమాత్రపు కేటాయింపు చేయబడింది.

ప్రకృతి వైద్యం, హోమియోపతి

ప్రకృతి వైద్యం, హోమియోపతి లాంటి వైద్య విధానాలపట్ల తగినంత శ్రద్ధను చూపటములేదు. వీటి విషయంలో వచ్చే ఏడాది ఎంతో కొంత ప్రారంభించాలి. 1959-60 అంచనాల్లో యిందుపై రూ. 1 లక్ష కేటాయింపబడింది.

గోదావరి ఆనకట్ట

ధవళేశ్వరంవద్ద ఆనకట్ట తలుపులను 3' నుంచి 6' దాకా పెంచాలనే ప్రతిపాదనలను కొన్నాళ్ళుగా పూండీలోని నీటిపారుదల పరిశోధనా కేంద్రం పరిశీలిస్తోంది. ఇలా పెంచితే ఆనకట్ట క్షేమానా హానికలుగుతుందా అని విచారించగా, పెద్దప్రమాద మేమీలేదని తేలింది. ఈ పనిమూలంగా మొదటి పంటక్రింద అదనంగా 1,10,000 ఎకరాలకు, రెండవ పంటక్రింత 60,000 ఎకరాలకు నీటిసాగు లభించవచ్చును. ఈ స్కీము రెండవ ప్రణాళికలో లేదు. ఆర్థికంగా మాత్రం స్కీము లాభదాయకంగానే వుంది. వివరంగా పరిశీలించేందుకు, ఇందుకై ఒక ఏడాది పాటు ప్రత్యేక డివిజన్ ఏర్పాటుకు ముఖ్య ఇంజనీర్ అనుమతిని కోరాడు. ప్రాథమిక అంచనాలబట్టి స్కీముకు సుమారు రూ 2.7 కోట్లు ఖర్చు కావచ్చును. చాలామంది శాసనసభ్యులు, ఆ ప్రాంతానికి చెందిన కొందరు ముఖ్యులు ప్రాజెక్టుకు డబ్బును సమకూర్చటంలో తోడ్పడుతామని ప్రభుత్వానికి హామీ యిచ్చారు. ప్రాజెక్టు వలన లాభం పొందేవారు, ఇతరులు తగినంత ధనసహాయం చేస్తేనే ఈ ప్రాజెక్టుకు పూనుకొనటానికి వీలవుతుంది. ఇంతలో ప్రతిపాదన పూర్తి పరిశీలన జరిగేలోపు వచ్చే ఏడాది బడ్జెట్‌లో నామమాత్రపు రూ 100 గ్రాంటు చేర్చబడింది.

వంశధార ప్రాజెక్టు

వంశధార ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తయారు చేసిన ప్రతిపాదనలను, అంచనాలను కేంద్ర జలవిద్యుత్తు సంఘం పరిశీలిస్తోంది. ఆ సంఘపు ఆమోదం అందగానే, ఒరిస్సా ప్రభుత్వంతో వారి అంగీకారాన్ని పొందటానికి గాను సంప్రదింపులు జరుపబడుతాయి. ప్రాథమికమైన పనులను ఆరంభించటానికి ఆ తర్వాత తగిన చర్యలు తీసుకొనబడుతాయి.

పోచంపాడు ప్రాజెక్టు

ఆదిలాబాదు జిల్లా పోచంపాడు వద్ద గోదావరిపై ఒక మధ్యతరకపు ప్రాజెక్టును నిర్మించే విషయం గురించి పరిశోధన జరుపబడింది. రెండవ ప్రణాళిక గడువులోనే ప్రారంభించాలనే వుద్దేశ్యంతో ఒక నివేదికకూడా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించబడుతోంది.

తుంగభద్ర ఎగువకాల్వ

తుంగభద్ర ఎగువకాలువ నిమిత్తమై రూ 56.27 లక్షల మొత్తం బడ్జెట్‌లో కేటాయించబడింది. ఇందులో కొంత భాగం ఉమ్మడి పనులకుగాను మైసూరు ప్రాంతంలో ఖర్చు అవుతుంది. మిగతా భాగం ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు అవుతుంది. స్కీమును సత్వరంగా అమలు జరిపేందుకుగాను ఈ ఏడాదిలోనే ఈ గ్రాంటుకు అదనంగా అవసరమైతే ప్రభుత్వం రూ 25 నుంచి రూ 30 లక్షలదాకా సమకూరుస్తుంది.

రవాణా సౌకర్యములు

గౌతమి, తుంగభద్ర నదులపై వంతెనల పని తృప్తికరంగా సాగిపోతోంది. రాష్ట్ర స్వంతవసతులలోనే భద్రాచలం వంతెనను నిర్మించడంకూడా ప్రారంభమైంది. రంగాపురం గద్వాల్ వంతెనను, వస్త్రమీద ఒక వంతెనను సాధ్యమైనంత త్వరలో నిర్మించటానికి పూనుకోవాలని వున్నది.

గ్రామీణ విద్యుచ్ఛక్తి

రెండవ ప్రణాళిక ఆరంభంనాటికి ఆంధ్రప్రదేశ్‌లో తలసరి విద్యుచ్ఛక్తి వినియోగం సుమారు 7 వుంది. ఇప్పుడు 10. రెండవ ప్రణాళిక ముగింపునాటికి 15 దాకా పెరగవచ్చు. గ్రామీణ విద్యుచ్ఛక్తికి ప్రత్యేక ప్రాముఖ్యము చూపబడుతోంది. మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తికి తరుగువుండవచ్చుననే ఆలోచనతో ప్రభుత్వం శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తిస్కీము విషయమై పరిశోధనలు జరపటం ఆరంభించింది. ఈస్కీము మూలంగా 5 లక్షల కిలోవాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికావచ్చును. ఇందుకను అవసరమైన సిబ్బందిని మంజూరు చేయటం జరిగింది.

విద్యుచ్ఛక్తిబోర్డును నెలకొల్పాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. 1959 ఏప్రిల్ 1వ తేదీనుంచి అది పనిచేయటం ప్రారంభం కావచ్చును.

రసాయనిక ఎరువులఫ్యాక్టరీ

రాష్ట్రపు వ్యవసాయ భూముల్లో నైట్రోజెన్ ఎరువులువేస్తే, అధికాహారోత్పత్తికి మంచి వూతం వస్తుంది. ఈ ఎరువులు (అమ్మోనియం సల్ఫేట్ వగైరా) ఏడాదికి సుమారు 2 లక్షల టన్నులు కావాలి. కాని ఇందులో కొంతభాగమే ప్రస్తుతం సమకూరుతోంది. ఇలాంటి ఎరువుల ఫ్యాక్టరీ ఏదీ రాష్ట్రంలోలేదు. తగినవరిస్థితులన్నీ అనుకూలంగా వున్నప్పటికి సుమారు రూ. 25 కోట్లు ఖర్చు అయ్యే పెద్ద ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకుగాను ప్రభుత్వం ఒక స్కీమును తయారు చేసింది. అప్పుడు ఇక కాలహరణకు తేడా లేకుండా ప్రాజెక్టు నిర్మాణానికి పని ఆరంభించటానికి వీలవుతుంది. వచ్చే ఏడాది బడ్జెట్ అంచనాల్లో ఇందు నిమిత్తమై రూ 25 లక్షల నామమాత్రపు కేటాయింపు చేయబడింది.

తెలంగాణా సెక్యూరిటీలు

హైదరాబాదు రాష్ట్రపు పెట్టుబళ్ళలో తెలంగాణా వాటా క్రింద ఆంధ్రప్రదేశ్‌కు ప్రాప్తించిన "గిల్ట్-ఎడ్జ్డ్" సెక్యూరిటీలు ఇతర సెక్యూరిటీలు మరొకందుకు దేనికీ వినియోగం చేయబడలేదు. అవి సజావుగానే వున్నాయి. వాటినమ్మేసి ఆవచ్చినదానిని తెలంగాణా అభివృద్ధికి వినియోగించాలని ప్రభుత్వం ఒకప్పుడు భావించింది. తెలంగాణా డబ్బు తెలంగాణా అభివృద్ధికే వినియోగించబడుతుందని నాకు పూర్వమున్న ఆర్థిక మంత్రి మాట యిచ్చాడు. అదే నేను పునరుద్ఘాటిస్తున్నాను.

1953 అక్టోబరులో బయలుదేరిన మనం చాలాదూరం సాగిపోయాం. మన ప్రజలు ఈ యాత్రలోని ఇబ్బందులను ఉత్సాహంతో ఎదుర్కొన్నారు. మనం సాధించిన అభ్యుదయం ఎంతో తృప్తికరంగా వుంది. భవిష్యత్తుకేసి మరింత ధైర్యంతో, ఆత్మ విశ్వాసంతో పురోగమించగల సాహసాన్ని కూడ చేకూర్చింది.

నాకు పూర్వం ఆర్థికమంత్రిగా వున్న బి. గోపాలరెడ్డిగారు ఆంధ్ర రాష్ట్ర ఆర్థికమంత్రిగా క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చింది. ఎందుకంటే వసతులు తక్కువగా వుండె. ఇప్పుడు పరిస్థితి కొంత బాగుపడ్డది. ఎందుచేతనంటే - మన పన్నుల విధింపు (ప్రయత్నముబల్ల) ఆర్థిక విచారణ సంఘపు సిఫార్సు ననుసరించిన్నిప్లానుస్కీములకున్నూ, కేంద్రప్రభుత్వం చేస్తున్న ఆర్థిక సహాయంవల్ల. అయినప్పటికి మన అవసరాల కింకా ఇది సరిపోదు. రిజర్వుబ్యాంకు కూడా లావాదేవీల పద్దుబాట్ల విషయంలో చూపిన సహకారంవల్ల కూడా పరిస్థితి మెరుగైందని ఆర్థికమంత్రి తమప్రసంగంలో పేర్కొన్నారు.

కాళీకాదేవికి తన కుమారుణ్ణి బలి యిచ్చినందుకు ప్రయత్నించినందుకు యు. పి. లోని ఖాటీబాదకు చెందిన హరిసింగ్‌పై కేసుపెట్టారు.

• • •

కుటుంబ నియంత్రణ కార్యక్రమం పట్ల మద్రాసు హైకోర్టు మాజీ

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు జనరల్ మేనేజరు, యస్. సి. కం. లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్, పోస్టు, ఆంధ్రప్రదేశ్ అనే వారికి అడ్రసు చేయబడిన సీల్డు టెండర్లు 19-3-59 తేదీవరకు తీసుకోబడి 21-3-59న తెరువబడును.

క్రమ సంఖ్య	వివరాలు	ధరావతు శ్రీ	షుమారు విలువ	ఎర్నెస్ట్ మొత్తం షుమారు విలువలో 1%	పని పూర్తి కావలసిన కాలం
1.	50 'డి' క్లాస్ క్వాట్లర్లు మండమరి ప్రాంతం తాండూరు కాలరీస్	రూ. 1,20,000	రూ. 1200/-	1959 డిసెంబరు నెల ఆఖరు లోగా	
2.	50 'డి' క్లాస్ క్వాట్లర్లు	,,	1,20,000	1200/-	,,
3.	46 'డి' క్లాస్ క్వాట్లర్లు	,,	1,10,400	1104/-	,,

ఎర్నెస్టు మొత్తమును నగదురూపంలోగాని లేక ప్రభుత్వ సెక్యూరిటీల రూపంలోగాని పేమాస్టర్, యస్. సి. కం. లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ వారితోగాని, లేక ది ఏజెంటు, తాండూరు కాలరీస్, జెల్లంపల్లి వారితోగాని డిపాజిట్ చేసి ఆరశీదును టెండరుతోపాటు జతచేసి పంపవలెను. అలా రశీదుతో పంపని టెండర్లు చెల్లవు.

జయంపొందిన టెండరుదారు, అగ్రిమెంటు బాండు సంతకం చేయునపుడు షుమారు ఎస్టిమేటు మొత్తములో 1% ను అదనంగా ఎర్నెస్ట్ డిపాజిట్‌ను చెల్లించవలసి యుండును.

టెండరు ఫారం, ప్లాన్, స్పెసిఫికేషన్లు, మరియు షెడ్యూల్ ఆఫ్ క్వాంటిటీస్ హైద్రాబాద్‌లో నున్న సెక్రటరీస్ ఆఫీసునుండి గాని లేక పేమాస్టర్, యస్. సి. కం. లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్, లేక ఏజెంటు తాండూరు కాలరీస్, జెల్లంపల్లి వారినుండిగాని సెట్ 13 రు 5/-లు చెల్లించి పొందవచ్చును.

జెనరల్ మేనేజరు, ఏకారణాలు తెలియజేయనవసరం లేకుండానే, ఏ టెండరునైనను పూర్తిగా లేక భాగంగా ఆమోదించుటకు, లేక దేనినైనను లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు అధికారం కల్గియున్నారు.

జెనరల్ మేనేజరు, ది సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్, కొత్తగూడెం (పోస్టు), ఆంధ్రప్రదేశ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆంధ్ర - ఏరియా బ్లాకులలో ప్రోగ్రెస్ అసిస్టెంట్లుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఆంధ్ర ప్రదేశ్‌లోని 11 ఆంధ్రజిల్లాలలో 46 ప్రోగ్రెస్ అసిస్టెంట్లు ఉద్యోగములకు 16-3-1959 వరకు దరఖాస్తులు (పురుషులు మాత్రమే) కోరబడుచున్నవి. సెలెక్టు కాబడిన అభ్యర్థులు 'ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్, బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్' హైదరాబాద్' నందు 8 మాసముల కాలము ట్రయినింగ్ పొందవలెను. ప్రస్తుతము యీ ఉద్యోగములు తాత్కాలికము.

అర్హతలు: యీ క్రింద కనబరచిన సబ్జక్టులలో ఏ ఒకదానియందైననూ రికగ్నయిజుడు యూనివర్సిటీయొక్క డిగ్రీకలిగియుండవలెను.

(ఎ) ఎకనామిక్స్
(బి) కామర్సు
(సి) స్టాటిస్టిక్స్
(డి) మేథమాటిక్స్

ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్‌నుండి 'కంప్యూటర్స్ సర్టిఫికేటు పార్ట్ 1 (A. B. C) పొందిన వారికి ప్రాముఖ్యత యివ్వబడును.

వయస్సు: 16-3-1959 తేదీనాటికి 20 సం॥లు పూర్తిఅయి వుండవలెను. మరియు ఆ తేదీనాటికి 30 సం॥లు పూర్తిచేసి యుండరాదు.

జీతం: నెలకు రు. 90 - 4 - 110 - 5 - 150 మరియు మామూలు ఎలవెన్సులు. అభ్యర్థులు, ఇంటర్వ్యూ కొరకు రాష్ట్రములో ఎక్కడికైననూ (ప్రదేశం తర్వాత తెలియజేయబడును) సెలెక్షన్ కమిటీ ముందు హాజరగుటకు సిద్ధపడియుండవలెను. అవుసరమగుచో యింటర్వ్యూకి వచ్చిన అభ్యర్థులలో ప్రావీణ్యము, అభిరుచులను అంచనా వేయుటకు వ్రాత పూర్వకమయిన పరీక్ష జరుపబడును. ఇంటర్వ్యూకి సంబంధించినంతవరకు ప్రయాణ భత్యము చెల్లించబడదు. దరఖాస్తుల ప్రాథమిక పరిశీలనలో సంతృప్తి కనపరచిన అభ్యర్థులను మాత్రమే ఇంటర్వ్యూకు, జరుపబడినచో వ్రాత పరీక్షకు పిలుచుదురు.

ఈ క్రింద కనబరచిన నిర్ణీత పద్ధతిలో అభ్యర్థి స్వదస్తూరితో దరఖాస్తులు (డూప్లికేట్‌తో) పంపవలెను.

ఫారం

1. పూర్తిపేరు
2. తండ్రిపేరు
3. ప్రస్తుత చిరునామా
4. శాశ్వత చిరునామా
5. పుట్టిన తేది, స్థలము
6. అభ్యర్థి 15 వ యేటనుండి ఏ యే సం॥లలో ఏ యే స్కూల్సు లేక కాలేజీలలో చదివినదీ వివరము.

స్కూలు లేక కాలేజి పేరు, అడ్రసు	ప్రవేశించిన తేదీ	వదలిన తేదీ	కృతార్థత పొందిన పరీక్షలు

7. గత 5 సంవత్సరముల కాలములో అభ్యర్థి 1 సం॥ పైగా నివసించిన ప్రదేశముల వివరము:

ఎక్కడ నుండి	ఎక్కడకు	పూర్తి చిరునామా (విలేజి, పోలీస్ స్టేషన్, జిల్లా లేక ఇంటి నెం, సందు/వీధి మరియు రోడ్)

8. యింతకు పూర్వం ఏదైనా ఉద్యోగము నిర్వహించిన దాని యొక్క వివరములు.

పని యొక్క హోదా లేక పని స్వభావము	కాల పరిమితి నుండి - వరకు	ఆఫీసు, లేక ఫరము లేక సంస్థ యొక్క చిరునామా

9. అభ్యర్థి షెడ్యూల్డు కులము లేక షెడ్యూల్డు జాతి లేక వెనుకబడిన తరగతికి చెందినచో వివరము.

ఎస్టేట్ చేయబడిన వయస్సు సర్టిఫికేటు జతపర్చవలెను గవర్నమెంటు ట్రెజరీలోగాని లేకఏస్టేట్ బ్యాంకు నందైనను రు. 10/-లు ఫీజు "L. I. A. Receipts on account of Community Development Projects National Extension Service and Local Development Works-A. Community Development Projects-b. other receipts" హెడ్‌క్రింద చెల్లించవలెను. అట్లు చెల్లించినట్లు, చలానాను దరఖాస్తుకు జతపర్చి పంపవలెను. అభ్యర్థి తాను షెడ్యూల్డు కులము లేక షెడ్యూల్డు జాతి లేక వెనుకబడిన తరగతికి చెందినవాడయినచో వివరముగా తెలియజేయవలెను. ఈ కాటిగరికి చెందిన అభ్యర్థులు ఫీజు చెల్లించనవుసరము లేదు. దరఖాస్తులు "అసిస్టెంట్ సెక్రటరీ టు గవర్నమెంటు, ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-దక్కన్" చిరునామాకు పంపవలెను. అభ్యర్థి తాను దరఖాస్తు చేయు ఉద్యోగమును స్పష్టముగా కవరుపైని పేర్కొనవలెను.

అథెంటికేట్ చేయబడిన సర్టిఫికేటులు మాత్రమే జతచేసిపంపవలెను. పైన పేర్కొనబడిన పద్ధతుల ననుసరించి సంతృప్తిగాలేని దరఖాస్తులు పూర్తిగా త్రోసివేయబడును.

ఇ. వి. రామ్‌రెడ్డి,
డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ అండ్
ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ టు గవర్నమెంటు.

భూ సంస్కరణల ప్రచారం

గ్రామ గ్రామాన సుస్వాగతాలు ఆప్యాయతతో ఆతిథ్యం

రైతుకూలీ ప్రజలలో కొత్త సంచలనం

విజయవాడ, ఫిబ్రవరి 19

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన యావదాంధ్రలో సాగుతున్న భూసంస్కరణల ప్రచారి వారోత్సవం సందర్భంలో రైతు, కూలీ జనానీకంలో కొత్త కదలిక, ఉత్సాహం సర్వత్రా వెల్లివిరుస్తున్నట్లు రాష్ట్రం నలుమూలల నుంచి వార్త లందుతున్నాయి. ప్రతి గ్రామంలోను ప్రజలు యాత్రా దళాలకు ఆప్యాయతతో ఆతిథ్యమిస్తున్నారు.

కృష్ణాజిల్లా దివిసీమలో 150 మంది కార్యకర్తలతో కూడిన యాత్రాదళం భూసంస్కరణల ఆవశ్యకతను గూర్చి గ్రామగ్రామాన ప్రచారం చేస్తున్నది. ఈ దళానికి కమ్యూనిస్టు నాయకులు శ్రీ సనకా బుచ్చిబోటయ్య, చల్లపల్లి శ్రీనివాసరావుగార్లు నాయకత్వం వహిస్తున్నారు. తాలూకా సోషలిస్టు నాయకులు శ్రీ వి. ఆర్. తూమాటి గారు కూడా ఈ భూసంస్కరణల యాత్రలో స్వయంగా పాల్గొంటున్నారు.

దివిసీమయాత్రాదళం ఫిబ్రవరి 16 వ తేదీన మొత్తం 11 గ్రామాలలో ప్రచారం సాగించింది. ఆనాటిరాత్రి 8 గంటలకు నంగెగడ్డలో బహిరంగ సభ జరిపారు. పంచాయితీ అధ్యక్షులు శ్రీ కోసూరు సీతారామయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ సనకా బుచ్చిబోటయ్యగారు సభలో ఉపన్యసించారు.

ఫిబ్రవరి 17 వ తేదీన ఈ యాత్రాదళం పది గ్రామాలలో ప్రచారంచేసి, రాత్రికి బందలాయిదిన్నెలో బహిరంగ సభ జరిపారు. సభకు శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావుగారు అధ్యక్షతవహించారు.

ఆప్యాయతతో ప్రజలఆతిథ్యం

ప్రతి గ్రామంలో రైతు కూలీలు ప్రచార దళానికి ఎదురొక్కి లిచ్చి ఆతిథ్యమిస్తున్నారు. యాత్రాదళ సభ్యులు భారతీయ సంప్రదాయం ప్రకారం పానకమిచ్చి సత్కరిస్తున్నారు. భోజన సదుపాయాలు, ఫలహారాలు ఏర్పాటుచేస్తున్నారు.

కాజఫిర్కాలో

కాజఫిర్కా భూసంస్కరణల యాత్రాదళం రెండవ రోజున 8 గ్రామాలలో పర్యటన జరిపింది. రెండవరోజు రాత్రి యద్దనపూడిలో గ్రామకమ్యూనిస్టుశాఖ కార్యదర్శి శ్రీ యద్దనపూడి సీతాపతిరావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభకు 2 వేలమంది ప్రజలు హాజరయ్యారు. వ్యవసాయకూలీనాయకులు శ్రీ పాగోలు సుందరం, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావుగార్లు ప్రసంగించారు. శ్రీ కోసూరి పున్నయ్యగారు తీర్థయాత్ర హరికథ చెప్పారు.

మధ్యాహ్నం మొగ్రామంలోను, రాత్రి యద్దనపూడి గ్రామంలోను స్థానికప్రజలు యాత్రాదళ సభ్యులకు ఆతిథ్యమిచ్చారు.

పేడసనగల్లు, కొండవరం, యద్దనపూడిగ్రామాలలో ఎర్రజెండాలు ఎగురవేశారు.

కొజలో ఘనస్వాగతం

మూడోనాడు ఈ యాత్రాదళం అయిదు గ్రామాలలో ప్రచారంచేసింది. కాజగ్రామస్థులు బ్యాండు వాయిద్యాలతో యాత్రాదళానికి స్వాగతమిచ్చారు. అనంతరం కాజలో 300 మందితో ఊరేగింపు, రాత్రికి 2 వేల మందితో బహిరంగసభ జరిగాయి. బహిరంగసభకు తాతా ధర్మారావుగారు అధ్యక్షతవహించారు. శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావుగారి ఉపన్యాసం అనంతరం, శ్రీ కోసూరు పున్నయ్యగారు హరికథ చెప్పారు.

పంచాయితీబోర్డు సభ్యులు శ్రీ గోకిట్టి దేవదాసుగారు గ్రామంలో వసూలుచేసిన పార్టీ నిధిని శ్రీ భాస్కరరావుగారు సమర్పించారు.

ఈ దళంలో శ్రీ దోనేపూడి దత్తు, అత్తలూరి శివరామకృష్ణయ్య, కాకర్ల వీరభద్రయ్య, పాగోలు సుందరరావు, మాలెంపాటి బాలభాస్కరరావుగార్లు ప్రచారం సాగిస్తున్నారు.

100 మంది సభ్యులు గల ఈ దళం మొదటి మూడు రోజులలోను 22 గ్రామాలలో పర్యటించి మొత్తం 22 వేల మందికి భూసంస్కరణల సందేశం అందజేసింది.

పామర్రు ఫిర్కాలో

పామర్రు ఫిర్కాలో తాలూకా కమ్యూనిస్టు, రైతు, కూలీ, నాయకులు శ్రీయుతులు తప్పెట సుబ్బారావు, పుట్టగుంట సుబ్బారావు, రావెళ్ళ హనుమంతరావుగార్ల నాయకత్వాన భూసంస్కరణల ప్రచార దళం ఫిబ్రవరి 17 వతేదీన పామర్రునుంచి బయలుదేరింది. ఈ ప్రచార మహోత్సవానికి కమ్యూనిస్టు నాయకులు శ్రీ బి. వి. రావుగారు కూడా హాజరయ్యారు. ఈ దళం మొత్తం 7 గ్రామాలలో ప్రచారం చేసింది. అమ్మినపూడి, పెంజెండ్ర, అయినంపూడి గ్రామాలలో బహిరంగసభలు జరిపారు.

ఆహారసమస్యాపరిష్కారానికి భూసంస్కరణలే కీలకం

గన్నవరంఫిర్కా భూసంస్కరణల ప్రచారదళం ఫిబ్రవరి 16 వ తేదీన బాహుబలేంద్రునిగూడెం చేరగానే స్థానిక ప్రజలు 100 మంది ఎదురేగివచ్చి స్వాగతం చెప్పారు.

ఈదళం ఆరుగ్రామాలలో పర్యటించింది. ప్రతిచోట ప్రజలు అత్యంత ఉత్సాహంతో యాత్రాదళానికి సుస్వాగతమిస్తున్నారు.

16 వ తేదీ రాత్రి బాహుబలేంద్రుని గూడెంలో జరిగిన బహిరంగసభకు శ్రీ బోయపాటి వెంకటనారాయణగారు అధ్యక్షత వహించారు. రాష్ట్ర రైతునాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు, జిల్లా రైతునాయకులు శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణ, శ్రీ గొంది వెంకటేశ్వరరావుగార్లు ప్రసంగించారు.

ఆహారసమస్యా పరిష్కారానికి భూసంస్కరణలే కీలకమని వక్తలు తమ ప్రసంగాలలో వివరించారు.

తూర్పు గోదావరిజిల్లా

రామచంద్రపురంలో

రామచంద్రపురం, ఫిబ్రవరి 18

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం పట్టణంలో ఫిబ్రవరి 15 వ తేదీన 100 సైకిళ్ళు, 100 రిక్షాలతో ఊరేగింపు జరపటంతో భూసంస్కరణల ప్రచార వారోత్సవం ప్రారంభించారు. ఈ ఊరేగింపు రామచంద్రపురం, కొత్తూరు, పసలపూడి గ్రామాలలో ముఖ్య వీధులగుండా సాగింది.

పోతాయి లంకలోసభ

అమలాపురంతాలూకా భూసంస్కరణల దళం జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ సరళ్ళ రామారావుగారి నాయకత్వాన ఫిబ్రవరి 16 వ తేదీన అంబాజీపేటనుంచి బయలుదేరి నాలుగుగ్రామాలలో ప్రచారం సాగించింది. రాత్రికి పోతాయిలంకలో బహిరంగసభ జరిపారు. అడ్వొకేట్ శ్రీ ఆకళ్ళ వెంకటసూర్య సుబ్రమణ్యం బి. ఎ. బి. ఎల్. గారి అధ్యక్షతన జరిగిన ఈ సభకు నాలుగువేలమంది ప్రజలు హాజరయ్యారు. సభలో శ్రీ సరళ్ళ రామారావు, శ్రీ కె. వీరరాఘవులుగార్లు ప్రసంగించారు.

17 వ తేదీన ఈ దళం ఈదరపల్లి నుంచి బయలుదేరి అమలాపురం, చుట్టు ప్రక్కల గ్రామాలలో ప్రచారం చేసింది. అమలాపురం 8 వ వార్డులో రాత్రి బహిరంగసభ జరిపారు. ముమ్మిడివరం బాలికలదళంవారు సీతారాజుపురాజు బుర్రకథ చెప్పారు.

కొత్తపేట తాలూకాలో

కొత్తపేటతాలూకా కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన భూసంస్కరణల వారోత్సవం ఫిబ్రవరి 16 న పేరవరంలో ప్రారంభమయింది. తాలూకా కమిటీ ప్రచారకదళం 25 సైకిళ్ళతో బయలుదేరింది. పేరవరం గొడకుల పెద్ద శ్రీ వంకాతాత జండా పుచ్చుకొని పూలేగింపుముందు వున్నారు. రాజవరం, వెలిచేరు, పులిదిండి, వసంతవాడ, తాడిపూడి, పుచ్చిని, ఆత్రేయపురం గ్రామాలలో తిరిగి గ్రూపు మీటింగులు జరిపారు. రాత్రి ఆత్రేయపురంలో గ్రామపెద్దలు శ్రీ ముదునూరి నరశింహరాజుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. సుమారు 1000 మంది సభలో పాల్గొన్నారు.

భూసంస్కరణల ప్రాముఖ్యతను గురించి శ్రీ ముల్లపూడి సూర్యనారాయణ ప్రసంగించారు. తాలూకా కమిటీ సభ్యులు శ్రీ వాకలపూడి రామారావు, ముదునూరి సుబ్బరాజు, మంతెన వీరరాజు, సత్యం సుబ్బారావుగార్లు ప్రచారకదళంలో పాల్గొన్నారు.

రాజమండ్రి తాలూకాలో

భూసంస్కరణల వారం సందర్భంలో రాజమండ్రి తాలూకా గాదరాడ గ్రామంలో ఫిబ్రవరి 17 న జరిగిన బహిరంగసభకు గాదరాడ పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ గొట్టుముక్కల వీరనరసింహరాజుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ వరదా బ్రహ్మానందంగారు భూసంస్కరణల ప్రాముఖ్యతను వివరించారు. భూసంస్కరణల అమలుకు ప్రభుత్వంపై వత్తిడి తీసుకురాతలసిన అవసరం ముందని హెచ్చరించారు.

భూసంస్కరణలు అమలు పర్చాలని కోరుతూ వ్రాయబడిన మెమొరాండంపై గాదరాడ, కోరుకొండ, కణుపూరు, సీతారాంపురం, కలవచర్ల గ్రామాలలో సంతకాల సేకరణ కార్యక్రమం చురుకుగా సాగుతూంది.

కాకినాడ తాలూకాలో

'విశాలాంధ్ర' ప్రత్యేక సంచికల అమ్మకం

కాకినాడతాలూకాలో భూసంస్కరణల ప్రచారవారోత్సవంసందర్భంలో రెండు దళాలు ప్రచారం సాగిస్తున్నాయి. ఈ రెండుదళాలు మొత్తం 60 గ్రామాలలో ప్రచారంసాగించాలని కార్యక్రమం వేసుకొన్నారు. 'విశాలాంధ్ర' భూసంస్కరణల ప్రత్యేక సంచిక ప్రతులను కూడా ఈ దళాలు అమ్ముతున్నాయి. ప్రజలు ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. వాల్‌పోస్టర్లద్వారా కూడా ప్రచారం సాగిస్తున్నారు.

16 వ తేదీ రాత్రి సిరిపురంలో జరిగిన బహిరంగసభకు పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ నున్న బాబకి రామయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. వి. గోపాలస్వామి, రామాయణం సత్యనారాయణ, కొంత శెట్టి సుబ్రమణ్యం, సాక వెంకటరావు, పసల పాపారావు, డాక్టరు ఎల్. కె. విశ్వనాథంగార్లు ఈ సభలో ప్రసంగించారు.

ఈ రెండు దళాలు ఇంకా అనేక చిన్న సభలను జరిపి, ప్రచారం సాగిస్తున్నాయి.

గుంటూరు జిల్లా :

తెనాలి తాలూకాలో సూతనోత్సాహం

తెనాలి, ఫిబ్రవరి 17

గుంటూరుజిల్లా, తెనాలి తాలూకాలోని కార్యకర్తలు 200 మంది 3 దళాలుగా ఏర్పడి కాలినడకను గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు.

11 వ తేదీకి ఒకదళం 70 మందితో కొల్లూరు నుంచి బయలుదేరి పెద్దలంకి, ఆవులవారిపాలెం, మాల్లంకలలో ఊరేగింపులు జరిపి రాత్రికి కొల్లూరులో బహిరంగసభ జరిపారు. సభకు 1500 మంది ప్రజలు హాజరయ్యారు.

15 తేదీ ఉదయం దోనేపూడి, కోటిపల్లి, చినపులిబర్రు, తాడిగిలపాడు, బొద్దులూరుపాడు, రావికంపాడులలో ప్రచారంచేసి రాత్రికి అచ్చివగూడవల్లిలో బహిరంగసభ జరిపారు.

16 వ తేదీన పెనమర్రు, కాడితాడిపర్రు, నాలి, పెరకలి, పెరకలి పాలెం, బలిజేపల్లి మొదలగు గ్రామాలలో ఊరేగింపులు, గ్రూపుమీటింగులు జరిపి రాత్రికి వేమూరులో బహిరంగ సభ జరిపారు. సభకు 2000 మంది ప్రజలు హాజరయ్యారు.

దళంవెంట ప్రధాన ఉపన్యాసకులుగా జిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీ కొరటాల సత్యనారాయణగారు వున్నారు. పెరకలిలోను, వేమూరులోను యువకులు, ప్రజలు దళాలకు మేళతాళాలతో ఘనమైన స్వాగతమిచ్చారు. ఈ దళం 14 వ తేదీనుంచి 16 రాత్రికి కాలినడకను 25 మైళ్ళు తిరిగి 18 గ్రామాలలో ప్రచారాన్ని పూర్తిచేసింది. మిగిలిన 2 దళాలుకూడ నిర్ణీత కార్యక్రమం ప్రకారం ప్రచారం సాగిస్తున్నాయి.

పొన్నూరు ప్రాంతంలో

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా పొన్నూరు ప్రాంతంలో భూసంస్కరణలప్రచారం పెద్దఎత్తున సాగుతున్నది.

తాటిపర్తి: పాతికమంది కార్యకర్తలతోకలసిన ప్రచారదళం మొత్తం 25 మైళ్ళు కాలినడకను 13 గ్రామాలలో పర్యటించింది. 21 గ్రామాలలో గ్రూపు మీటింగులు పెట్టారు.

భట్లూరు భానుడుపాలెం: 19 మందితో కూడిన ప్రచారదళం 11 గ్రామాలలో ప్రచారం చేసింది. 5 గ్రామాలలో గ్రూపు మీటింగులు పెట్టారు.

మాచవరం: 20 మందితో కూడినదళం నాలుగు గ్రామాలలో పర్యటన పూర్తిచేసింది.

పొన్నూరు: ఆరుగురితోకూడిన సైకిల్‌దళం 8 గ్రామాలలో ప్రచారం పూర్తిచేసింది.

3 వేల మందితో సభ

17 వ తేదీ సాయంత్రం 7 గంటలకు పొన్నూరులో పంచాయితీబోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ షుహ్మద్ కాజీ సాహెబ్‌గారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభకు 3 వేలమంది ప్రజలు హాజరయ్యారు.

సభలో శాస్త్రి రైతు సంఘ ఉపాధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ కొల్లా వెంకయ్యగారు ప్రసంగిస్తూ, నాగపూర్ కాంగ్రెసు మహాసభ తీర్మానాన్ని అమలు జరుపవలసిన అవసరాన్ని వక్కాణించారు. పేదలకు సాంఘిక న్యాయం చేకూర్చాలంటే, భూమి పంపక కార్యక్రమం అమలుజరపటం ఎంతముఖ్యమో వివరీకరించారు.

పిర్కుట జిల్లా రైతునాయకులు శ్రీ మాదల నారాయణస్వామిగారు మాట్లాడుతూ, కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో పేదలకు జరుగుతున్న అన్యాయాలను గురించీ, పెరిగిపోతున్న లంచగొండితనం, అవినీతి, బంధుప్రీతి మున్నగు వాటిని గురించి ప్రస్తావించారు. కాంగ్రెసు అక్రమ పాలనను అరికట్టేందుకు అంతా ఆయత్తంకావాలన్నారు.

పిమ్మట పొన్నూరు ప్రాంతంలో జరుగుతున్న భూసంస్కరణల ప్రచారాన్ని గురించి శ్రీ కె. శివరామరెడ్డిగారు వివరించారు.

ప్రజలను ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలను బహిరంగ సభలో ఆమోదించారు. పల్నాటి యుద్ధం బుర్రకథతో సభ ముగిసింది.

ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలపై తహశీలుదారుకు నివేదించేనిమిత్తం పది మందితో ఒక రాయబారవర్గాన్ని కూడా సభలో ఎన్నుకొన్నారు.

సల్లగొండజిల్లా :

సూర్యాపేట తాలూకాలో 8 దళాల ప్రచారం

సూర్యాపేట, ఫిబ్రవరి 18

నల్లగొండజిల్లా సూర్యాపేట తాలూకాలో మొత్తం 8 దళాలు భూసంస్కరణల ప్రచార యాత్రలు జరుపుతున్నాయి. ఈ సందర్భంలో గ్రూపు మీటింగులు, పెద్దపెద్ద బహిరంగసభలు ఏర్పాటు చేస్తున్నారు.

కోవూరు ఫిర్కాలో

కోవూరు, ఫిబ్రవరి 18

నెల్లూరుజిల్లా కోవూరు ఫిర్కాదళ సభ్యులు 50 మంది లేగుంటపాడు, జమ్మిపాళెం, పడుగుపాడు, కోవూరు, చుండుగుంట, ఇనమడుగు గ్రామాలలో భూసంస్కరణల ప్రచారం చేశారు. జమ్మిపాళెం గ్రామశాఖవారు దళసభ్యులకుస్వాగతమిచ్చారు. పడుగుపాడు రైతులు భోజనం ఏర్పాట్లు చేశారు. సాయంత్రం కోవూరు, ఇనమడుగు గ్రామాలకువెళ్ళారు. ఆ రాత్రి బహిరంగసభ జరిగింది. శ్రీ పి. రామకోటయ్య, శ్రీ వి. అనంతరామయ్య; శ్రీ కె. వి. నరసింహంగార్లు భూసంస్కరణల ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. సభకు రెండువేలమంది ప్రజలు వచ్చారు. సభానంతరం శ్రీ ప్రసాద్ దళంవారు తెలంగాణా వీరయోధుల బుర్రకథ చెప్పారు.

పాలకొండ తాలూకాలో

విశాఖజిల్లా పాలకొండపట్టణగ్రామ కమ్యూనిస్టుశాఖల సభ్యులు ఈనెల 13వ తేదీన భూసంస్కరణల ప్రచారయాత్ర జరిపారు.

"సకల భూసంస్కరణలు అమలు జరపాలి", "దున్నేవానికే భూమి" అనేనినాదాలతో భూసూరుగ్రామంలో ఊరేగి, లక్ష్మీపురం గ్రామం చేరుకున్నారు. గ్రామ ప్రజలు బాలబాలికలతో సహా ప్రచార దళంతో పాటు ఊరేగారు.

సాయంత్రం బహిరంగసభ జరిగింది. శ్రీ అల్లు అప్పలస్వామినాయుడుగారు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ దాదాపు గోవిందరాజులు, తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ బలగ అప్పలనాయుడు, శ్రీ ఎన్. జనార్దనరావు, శ్రీ టి. హయగ్రీవరావుగార్లు మాట్లాడారు.

సిద్ధిపేటతాలూకాలో

సిద్ధిపేట, ఫిబ్రవరి 15

సిద్ధిపేట తాలూకాలో భూసంస్కరణల వారోత్సవం నేటినుండి ప్రారంభమైంది. తాలూకాలో నాలుగుదళాలు పాదయాత్ర జరుపుతున్నాయి.

మొదటి దళానికి శ్రీ గురువారెడ్డి (ఎం. ఎల్. సి.) తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు శ్రీ బి. వెంకటరెడ్డి, రెండవ దళానికి శ్రీ ఆనందరెడ్డి (ఎం. ఎల్. సి.) తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎం. డి. మొయినొద్దీన్, మూడవ దళానికి తాలూకా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. సిరాజొద్దీన్, తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు శ్రీ ఎ. రంగారెడ్డిగార్లు, నాలుగవ దళానికి శ్రీ శ్రీ రాంచంద్రారెడ్డి, చిట్టాపురం పంచాయితీ బోర్డు అధ్యక్షుడు, తాలూకా కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ డి. భాలయ్యగార్లు నాయకత్వం వహిస్తున్నారు.

ప్రతి దళంలోను 15 మందిచొప్పున పాల్గొంటున్నారు. ఫిబ్రవరి 21 వ తేదీన సిద్ధిపేటలో ఊరేగింపు జరుగుతుంది. రివెన్యూ అధికారులకు మెమొరాండాలు అందజేయబడతాయి.

బస్సుజాతీయకరణలో నిరుద్యోగులైన వర్కర్లు

విజయవాడ, ఫిబ్రవరి 18

అనేక సంవత్సరాలనుండి బస్సులలో పనిచేస్తూ జాతీయం సందర్భంలో నిరుద్యోగులైన కార్మికులు నిన్న రాత్రి సమావేశమై ఈనెల ఆఖరుకు ప్రభుత్వం దగ్గరనుండి తృప్తికరమైన జవాబు రానియెడల విజయవాడ ఆర్. టి. సి. డిపోవద్ద నిరశనవ్రతం చేయడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

నగరం పంచదార ఫ్యాక్టరీలో ప్రమాదం

చేపల్లె, ఫిబ్రవరి 16

నగరం పంచదార ఫ్యాక్టరీలో ఈనెల 14 వ తేదీన ప్రమాదం సంభవించి, ఒక కార్మికునికి రెండువేళ్లు తెగిపోయాయి. మిగతా వ్రేళ్లు బాగా నలిగిపోయాయి. అతనిని ఆస్పత్రిలో చేర్చారు.

ప్రకటన

గుంటూరు జిల్లాబోర్డు తాలూకు 1949 మోడల్ ట్యాండ్‌బోర్ (11-98 H. P.) ది 2-3-59 తేదీ మధ్యాహ్నం గం 11-30 లకు గుంటూరులోని జిల్లాబోర్డు ఆఫీసువద్ద హిరంగ వేలంలో అమ్మబడును. ఆసక్తిగల పాటదార్లు జిల్లా బోర్డు ఆఫీసులో అందుబాటులోనున్న షరతులకు కట్టుబడి యుండవలెను. ఇతర వివరాలు జిల్లా బోర్డు ఆఫీసునుండి పొందవచ్చును.

ఆర్. సి. మాణిక్యం
స్పెషల్ ఆఫీసరు తరఫున
జిల్లాబోర్డుఆఫీసు-గుంటూరు,17-2-59

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా జంపని పంచాయితికి చెందిన ఈ క్రింద నుదహరించిన పనికి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి ది 27-2-59 సాయంత్రము గం. 4 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. శ్రీ ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే అదేరోజు సాయంత్రము గం. 4-30 లకు టెండర్లు తెరువబడును, ఇతరవివరములు ఆఫీసు పనిచేయు కాలమునందు తెలిసికొనవచ్చును.

1. నేదిళ్ల కాల్వవంతెన నిర్మాణము: ఎస్టిమేటు మొత్తము; రు 10,900/- చెల్లించవలసిన డిపాజిట్టు రు 545/- లు.

(సం.) యం. వి. గోపాలకృష్ణారెడ్డి,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు,
జంపని. ది (13-2-59).

టెండరు నోటీసు

తూ॥ గో॥ జిల్లా అమలాపురము తాలూకా కాజెని కోనపంచాయితీ యీరిగువ నుదహరించిన పనులుచేయు, సప్లయి చేయునిమిత్తము సీల్డు టెండర్లు ది 28-2-1959 తేదీ సా॥ 3 గంటలలోగా యీ క్రింద సంతకము చేసిన వారికి అందవలెను.

1. పంచాయితీ ఆఫీసు బిల్డింగు కట్టుట. ఎస్టిమేటు మొత్తము.10,000. డిపాజిట్టు రు. 500.
2. మాతాశిశు సంరక్షణాలయము బిల్డింగు కట్టుట. ఎస్టిమేటు మొత్తం రు. 18,000, డిపాజిట్టు రు. 900.
3. A. P. రోడ్డు నుండి కొరకంచు వారి పుంత వంతెనవరకు షట్టిరోడ్డు వేయుట. ఎస్టిమేటు మొత్తము 2000 డిపాజిట్టు రు 200.
4. ఆర్. సి. స్లాబులు 15'-0x1'-6"x0-5"

ఆంధ్ర కౌలుదారీ చట్టం మరొక ఏడాది పొడిగింపు

డిసెంబరులోగా భూసంస్కరణల బిల్లు ప్రవేశపెడతామని రెవిన్యూ మంత్రి ప్రకటన

హైద్రాబాదు, ఫిబ్రవరి 19

వ్యవసాయ సంస్కరణలపై నాగపూరు తీర్మానాలకు, ప్రణాళికా సంఘం సూచనలకు అనుగుణంగా వచ్చే డిసెంబరులోగా సమగ్రమైన భూసంస్కరణల బిల్లును ప్రవేశపెట్టనున్నామని కౌలుదారీ చట్టం సవరణ బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు ప్రకటించారు.

గడ్డు తరువాత కౌలుదారీ చట్టం వ్యవధిని మరొక సంవత్సరానికి పొడిగిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టబడిన బిల్లు ఆమోదించబడింది.

బిల్లును ప్రవేశపెడుతూ మంత్రిగారు ఇలా అన్నారు:

"కౌలుదారీ చట్టంలో కౌలుదార్లు భూములనుండి తొలగింపబడకుండా రక్షణ ఇచ్చే భాగాలు మే 31 వ తేదీ తరువాత చెల్లవు. రాష్ట్రమంతటికి అన్వయించే కౌలుదారీచట్టాన్ని తయారు చేయడానికి ప్రస్తుతం వ్యవధి లేదు. ఈలోగా ఈ కౌలుదార్లు తొలగించబడకుండేందుకై కౌలుదారీ చట్టాన్ని మరొక సంవత్సరం పొడిగించాలని నిర్ణయించాము."

శ్రీ బస్వారెడ్డి శంకరయ (క) బిల్లుపై ప్రసంగిస్తూ, కౌలుదార్లకు సంపూర్ణ రక్షణయిచ్చే ఒక సమగ్రమైన బిల్లును తీయారుచేయడంకు విమర్శించారు.

ఫీలు అన్నారు:

"పాతచట్టాన్నే మరొక సంవత్సరం పొడిగించవలసిన ఖర్మం ఏమొచ్చింది? ప్రణాళికా సంఘ సూచనలు ఏమయ్యాయి? కౌలుదారులను భూములనుండి తొలగించడానికి మన ప్రభుత్వం కల్పించిన వసతులు మరే రాష్ట్రంలోనూ లేవు. మన కౌలురేట్లు కూడ కొన్ని రాష్ట్రాల కౌలురేట్లకన్న హెచ్చుగా ఉన్నాయి. కౌలురేటు పంటలో సగంవరకూ ఉంది. అస్సాంలో కౌలురేటు పంటలో 25% మాత్రమే. గుంటూరు, నెల్లూరు మున్నగు పదకొండు జిల్లాలలో వేలమంది కౌలుదార్లను తొలగించారు. భూమిని వదలకుండా గట్టిగా నిలబడ్డవాళ్ళను జైళ్ళకు పంపించారు.

చట్టంలో కౌలుదార్లను తొలగించడానికి వీలు కలిగించే మార్గాలన్నీ ఉన్నాయి. కౌలుదారు కౌలు భూమిని ఇతరులకు కౌలుకిచ్చిన కారణంగా కౌలుదారుని తొలగించవచ్చు అని కోర్టులో చెప్పారు. దీని ఆచరణకు ఉదాహరణ: సహకార సంఘాల సభ్యులకు కౌలుకు ఇచ్చారనే కారణంతో ఆర్. డి. వో. నెల్లూరులో కొంతమంది కౌలుదార్లను తొలగించవలసిందిగా ఉత్తర్వు చేశారు. దీనిపై హైకోర్టులో రిట్ వుంది.

కౌలుదారు కౌలుచేస్తున్నట్లు రుజువు చేయుటకు మార్గం కలిగించాలి. ఈ చట్టంలోని మాటలువారిని తొలగించడానికి మాత్రమే తోడ్పడుతున్నవి. రెమిషన్ ఇబ్బందులు కూడ వస్తున్నాయి. ప్రభుత్వం కిస్తు రెమిషన్ ఇవ్వనప్పటికీ కౌలుదారుకు కౌలు రెమిషన్ ఇవ్వబడటంలేదు. ఇచ్చట చట్టం ప్రకారం కౌలుదార్లు కోర్టుకు వెళ్లి మూడు, నాలుగు వందలు వదల్చుకొని రెమిషన్ లాభంపొందాలి!

కౌలుదార్లు భూమిని వదలనప్పుడు భూస్వామి ప్రభుత్వ సహాయం కోరుతున్నాడు. ప్రభుత్వం భూస్వామి పక్షానవచ్చి కౌలుదారుపై బలప్రయోగం చేస్తూవుంది.

ఈ సమస్యలను చర్చించి సరియైన విధంగా రూపొందించడానికై ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలి.

శ్రీ యస్. జగన్నాథం (డె) తహశీల్దార్లు కౌలుదార్లను తొలగిస్తూ ఉన్నర్యవ చేస్తున్నారనీ, ఇలాంటి అధికారులను ప్రభుత్వం శిక్షించాలనీ కోరారు.

శ్రీ కె. పుష్పయ్య ప్రసంగిస్తూ, కౌలుదార్లను తొలగించకుండా ప్రభుత్వం తగు రక్షణ ఇవ్వాలని కోరారు.

శ్రీ బసవమానయ్య (స్వ) ప్రసంగిస్తూ, ఒక సమగ్ర చట్టాన్ని తయారు చేయకుండా దాటవేసేందుకై ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శించారు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (క) ఈ బిల్లు ఒక నాటకంగా వుంది. ఈ బిల్లు వల్ల కౌలుదార్లకు వీసమెత్తు లాభం లేదని ప్రభుత్వానికి తెలుసు; మాకు తెలుసు. తమ భూములలో అక్రమంగా ప్రవేశించారని భూస్వాములు కౌలుదార్లపై కేసులు పెడుతున్నారు. ఈ చట్టంవల్ల ఎంతమంది కౌలుదార్లకు రక్షణకల్గిందో మంత్రిగారు చెప్పగలరా? అని సవాలు చేస్తున్నాను. కౌలుదార్లకు రైతాంగాలు తొలగించబడలేదంటే కారణం ఈ చట్టం కాదు. కౌలుదార్లు, భూస్వాములతో లోపాయికారీగా ఏదో రాజీ చేసుకొని భూములు అంటిపెట్టుకోగలుగుతున్నారు. కౌలుదార్లకు మరొక సంవత్సరం రక్షణ ఇవ్వడానికి ఈ బిల్లు తెస్తున్నామనేమాట పచ్చి మోసం.

పంటలో నూటికి 50 పాళ్ళు భూస్వామికి పోతే కౌలుదారుకు మిగిలింది గడ్డిమాత్రమే. కౌలుదార్లు ఎంతో మంది అట్టే మిగులలేదు; మిగిలినవారిని కూడా త్వరగా తొలగించబడడం ఖాయం" అని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య(స్వ) మాట్లాడుతూ కౌలుదార్లు రెవిన్యూ అధికారులకు పెట్టుకొన్న అర్జీలను విచారించడానికి 7, 8 నెలలు పడుతున్నదని అన్నారు. కౌలుదారు ఏ కారణం వల్లనైనా వాయిదారోజున హాజరు కాలేకపోతే వెంటనే అర్జీకొట్టివేస్తాడు. భూస్వామి అలా హాజరుకాకపోతే రేపు మరొక రోజుకు వాయిదా వేస్తున్నారు. ఇలాంటి పక్షపాతం జరుగకుండా చూడాలి.

చర్చకు రెవెన్యూమంత్రి సమాధానమిస్తూ కౌలుకు సంబంధించిన శాసనం ఎలా ఉండాలో సభ్యులు కొన్ని సూచనలు చేశారని, అందుకు తాను కృతజ్ఞుడనేనన్నారు. నాగపూర్ తీర్మానాలను వివిధ రాజకీయ వర్గాలవారు ఆమోదించడం శుభదాయకమనీ, నాగపూర్ తీర్మానానికీ, ప్రణాళికాసంఘం రూపొందించిన సూత్రాలకు అనుగుణంగావచ్చే డిసెంబరులోగా సమగ్రచట్టం ప్రవేశపెడతామనీ అన్నారు.

ద్వితీయ పఠనం సందర్భంలో, కౌలు భూమి సాగుబడి కౌలుదారుచేరగాని, లేక ఆ భూమిని కౌలుకుతీసుకున్న సహకార సంఘం చేరగాని నమోదు చేయబడాలని శ్రీ బస్వారెడ్డి శంకరయ్య సవరణ ప్రతిపాదించారు.

సవరణపై శ్రీ స్వర్ణ వేమయ్య ప్రసంగిస్తూ, కౌలుదార్ల పేర్లు గ్రామ లెక్కలలో నమోదుపరచడం అవసరం అని అన్నారు.

శ్రీ కళా వెంకట్రావు సమాధానం చెపుతూ తాము ఈ విషయాలలో గ్రామోద్యోగులకు ఉత్తర్వులు పంపామనీ, ఇకముందు యిబ్బంది వుండదనీ అన్నారు.

సవరణ వీగిపోయిన తరువాత బిల్లును సభవారు ఆమోదించారు.

నెవిన్ ప్రభుత్వానికి సహాయ నిరాకరణ

యూనూ ప్రకటన

రంగూన్, ఫిబ్రవరి 19

నెవిన్ ప్రభుత్వం గనుక తమ పార్టీయైన ఫాసిస్టు వ్యతిరేక ప్రజాస్వామ్య సమితికి కట్టిస్తున్న యిబ్బందుల్ని ఆపనిపక్షంలో తమ పార్టీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభిస్తుందని బర్మా మాజీ ప్రధాని యూనూ నేడు అన్నారు.

యూనూ ఒక పత్రికా గోష్ఠిలో ఈ ప్రకటన చేశారు.

రాష్ట్రపతి ప్రసంగానికి అభినందనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై అభినందన తీర్మానాన్ని లోక్‌సభ నేడు మూజువాణీ పోటుతో ఆమోదించింది.

ఆంధ్రలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు ప్రయత్నాలు

హైద్రాబాదు, ఫిబ్రవరి 19

ఆంధ్రప్రదేశ్‌లో రసాయనికి ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించడానికి జరుగుతున్న ప్రయత్నాలు ఈ సంవత్సరాంతంలోపల ఒక కొలికికి రావచ్చునని ముఖ్యమంత్రి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

"రాష్ట్రప్రభుత్వం తమ స్వంత బాధ్యతపైననే ఈ ప్రయత్నానికి పూనుకున్నది. దీనికి కేంద్ర ప్రభుత్వం సహాయ ముండదు. కాని మన ప్రయత్నాలు ఫలించుతాయా? లేదా? అనే విషయం విదేశమారకద్రవ్య పరిస్థితిపై ఆధారపడి వుంది" అని ముఖ్యమంత్రి అన్నారు.

మహారాష్ట్రి ఏకీకరణ సమితివారు గురువారం నాడు బెల్గాంలో మైసూరు ముఖ్య మంత్రి దిగగానే నల్లజెండాలతో ప్రదర్శనలు జరిపారు.

'ఏ' విటమిన్‌ను ఉత్పత్తిచేసే భారత ఫ్యాక్టరీ

బొంబాయి, ఫిబ్రవరి 19

బొంబాయికి 18 మైళ్ళ దూరంలోనున్న "థందూప్" వద్ద 'ఏ' విటమిన్‌ను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ నెలకొల్పారు. దీని నిర్మాణానికి 20 లక్షల రూపాయలు ఖర్చు అయింది. ఈ ఫ్యాక్టరీ ఫిబ్రవరి 21 నుండి ఉత్పత్తి ప్రారంభిస్తుంది. దీనిని భారత - స్విట్జర్లాండ్‌ల సహకారంతో ప్రయివేటు రంగంలో నెలకొల్పారు.

ఈ ఫ్యాక్టరీ భారతదేశంలో మొట్టమొదటిసారిగా 'ఏ' విటమిన్‌ను భారీ ఎత్తున ఉత్పత్తి చేస్తుంది.

పి. వి. జి రాజు ప్రయత్నాలలో ప్రతిష్టంభన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

ప్రజాసోషలిస్టుపార్టీకీ, సోషలిస్టు పార్టీలో తమ వర్గానికీ మధ్య అన్యోన్యత పెంపొందించడానికై సోషలిస్టు నాయకుడు శ్రీ పి. వి. జి. రాజు మొదలగువారు చేస్తున్న ప్రయత్నాలలో ప్రతిస్తంభన ఏర్పడింది.

కేరళ విద్యాబిల్లు

రాష్ట్రపతి ఆమోదముద్ర

తిరువనంతపురం, ఫిబ్రవరి 20

సుప్రీంకోర్టు తెలియచ్చిన అభిప్రాయాన్ని అనుసరించి సవరించబడిన కేరళ విద్యాబిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర పడిందని నేడిక్కడ అధికారికంగా తెలియవస్తోంది.

కేరళ విద్యాబిల్లును మొట్టమొదట రాష్ట్ర శాసనసభ 1957 సెప్టెంబరు 2 వ తేదీన ఆమోదించి, రాష్ట్రపతి అంగీకారానికి పంపించింది. ఆ బిల్లులోని కొన్ని క్లాజులను పరిశీలించవలసిందిగా రాష్ట్రపతి సుప్రీం కోర్టుకు పంపించడం మొదలుగాగల విషయాలు పాఠకులకు విదితమే.

సవరించిన రూపంలో బిల్లును కేరళ శాసనసభ మరల గత నవంబరు 28 వ తేదీన అంగీకరించి రాష్ట్రపతి ఆమోదముద్రకోసం పంపించింది.

విద్యామంత్రి ప్రొఫెసర్ జోసెఫ్ ముండస్సరీ నేడు పుదయం పత్రికల వారితో ముచ్చటిస్తూ బిల్లులోని అంశాలను ఇప్పుడు అమలు జరుపుతామని తెలిపారు.

లోక్‌సభలో ప్రకటన

కేరళ విద్యా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర పడినట్లు లోక్‌సభలో జేశ వ్యవహారాల మంత్రి పండిత పంత్ తెలియజేశారు.

హక్కుల కమిటీ

(1 వ పేజీ తరువాయి)

తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆతీర్మానాన్ని సభాహక్కుల కమిటీ పరిశీలనకు పంపడానికి లోక్‌సభ నిర్ణయించింది. ఆ సమస్యను సభాహక్కుల కమిటీ పరిశీలించి శ్రీ నంబూద్రిపాద్ చర్యలో లోక్‌సభ హక్కులకు భంగంకలిగించే అంశం ఏమీలేదనికూడా స్పష్టంచేసింది.

సభాహక్కుల కమిటీ నివేదికను సమర్పించగానే శ్రీ మసానీ లేచి ఆ నివేదికను చర్చించడానికి సభవారికి అవకాశం యివ్వాలని కోరారు.

ఆ నివేదికను సభవారు పరిశీలించాలంటే కమిటీ అధ్యక్షుడుగాని, కమిటీ సభ్యుడుగాని, లేక సభలో ఒకసభ్యుడుగాని లాంఛన ప్రాయంగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించ వలసి వుంటుందని స్పీకర్ అన్నారు.

సహకార వ్యవసాయమే లాభదాయకం

మసానీ విమర్శకు ప్రధాని నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

నేటి పరిస్థితులలో సహకార వ్యవసాయం వాంఛనీయమైనదనీ, లాభదాయకమైనదనీ ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో మాట్లాడుతూ మరొకసారి స్పష్టం చేశారు.

రాష్ట్రపతి ప్రసంగంపై నాలుగు రోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ప్రధాని పైవిధంగా పేర్కొన్నారు. ఆయన 80 నిమిషాల సేపు ప్రసంగించారు. ప్రజల అనుమతితోనే సహకారవ్యవసాయాన్ని ప్రవేశపెడతామని ఆయన చెప్పారు.

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

"నాకు సహకార పద్ధతుల్లో నమ్మకముంది. అలాగే సహకార వ్యవసాయంలో గాఢమైన నమ్మకముంది. ఈ విషయంలో యింకొట్టి సందేహమూ లేదు. నేను ప్రతి క్షేత్రానికి వెళ్తాను. ప్రతి రైతునూ కలుసుకుంటాను. సహకార వ్యవసాయానికి అంగీకరించమని వారిని అర్థిస్తాను. ఒకవేళ రైతులంతా సహకార వ్యవసాయానికి సుముఖంగా లేరూ, అప్పుడే దాన్ని విరమిస్తాను" అన్నారు.

మసానీ వాదనలకు జవాబు

దేశంలో సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టివట్లయితే అరతర్యుద్ధానికి, రక్తపాతానికి అది దారితీస్తుందని నిన్న మసానీ లేవదీసిన వాదనలకు శ్రీ నెహ్రూ ఘాటుగా జవాబిచ్చారు.

ఆయన 80 నిమిషాలపాటు చేసిన ప్రసంగంలో ఎక్కువభాగం సహకార వ్యవసాయంపై వచ్చిన విమర్శలకు జవాబివ్వడానికే వినియోగించారు. "శ్రీ మసానీ సహకార వ్యవసాయాన్ని గూర్చి మాట్లాడినప్పుడు తెలిసో తెలియకో ఆయన బుర్రలో పెద్ద గందరగోళం ఏర్పడింది. నా మట్టుకు నేను సమిష్టి వ్యవసాయాన్ని అంగీకరించను, ప్రోత్సహించనుకూడా. కాని సహకారవ్యవసాయంలో మాత్రం నాకు గాఢమైన నమ్మకంవుంది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

సహకార వ్యవసాయంవల్ల సంప్రదాయంగా వస్తున్న కుటుంబ వ్యవసాయం 'నాశనమవుతుంద' న్న మసానీ వాదనకు సమాధానమిస్తూ, శ్రీ నెహ్రూ యిలా అన్నారు: అటువంటి సంప్రదాయానికి నేను వ్యతిరేకిని కాను. కాని 'సంప్రదాయాలనుం' డి మన దేశం ఎంతత్వరగా విముక్తి పొందితే అంతమంచిది. సంప్రదాయాలకు మనకు కరువులేదు. సహకారరంగంలో మనం ఏ పనిచేసినాసరే అది ప్రజల చొరవతోనే రావాలి. ఫలితంగా సహకార వ్యవసాయ సమస్య అనేది నా చేతుల్లోనూ, మసానీ చేతుల్లోనూ కాక, దేశ రైతాంగ ప్రజల చేతుల్లోకి వెళుతుంది. సహకార వ్యవసాయాన్ని గూర్చి రైతాంగానికి నచ్చజెప్పటానికి నా శాయశక్తులా కృషి చేస్తాను. వచ్చే మూడు సంవత్సరాల్లోనూ మన సర్వీసు (సేవ) సహకార సంఘాలపై కేంద్రీకరించాలి. దీన్నిబట్టి, మన సహకార వ్యవసాయంపైపు ఆదరాబాదరాగా పరిగెత్తడం లేదని అందుకు తగ్గ పూర్తి వ్యక్తిని నిస్తున్నామనుకున్నట్టు స్పష్టం" అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు శాసన సభ్యుని అరెస్టుకు యత్నం

అసెంబ్లీ ఆవరణలో చేయడానికి వీలులేదని పంజాబ్ స్పీకర్ స్పష్టీకరణ

చండీఘర్, ఫిబ్రవరి 19

కమ్యూనిస్టు శాసనసభ్యుడైన శ్రీ జాగీర్ సింగ్‌ను శాసనసభా ఆవరణలో అరెస్టుచేయటానికి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ చేసిన ప్రయత్నాన్ని సభా హక్కుల సంఘ పరిశీలనకోసం పంపించడానికి నిర్ణయించుకొన్నానని పంజాబు శాసనసభ స్పీకర్ సర్దార్ గురదయాల్ సింగ్ ఢిల్లాన్ నేడు తెలియజేశారు.

అరెస్టు చేయడానికి సబ్ ఇన్‌స్పెక్టర్ చేస్తున్న ప్రయత్నాన్ని గురించి శాసనసభలో దభాగ్ సింగ్ (కమ్యూనిస్టు) నేడు ఫిర్యాదు చేయగా స్పీకర్ ఇలా అన్నారు:

శాసనసభ ఆవరణలో వున్నంతవరకూ ఆయనను ఎవ్వరూ అరెస్టు చేసేందుకు వీలులేదు. అరెస్టు వారంటు కూడా నావద్ద లేవుంది.

ఈవేళ సమావేశం అయిన తరువాత సాయంత్రం అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ పత్రికలవారితో మాట్లాడుతూ ఈ రాత్రంతా తాను అసెంబ్లీ చాంబర్ లాబీల్లోనే గడపదలచానన్నారు.

సభ్యునికి రక్షణ యివ్వవలసిందిగా అంతకుముందు శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు స్పీకర్‌ను కోరారు.

శాసనసభ ఆవరణలో వున్నంతవరకూ సభ్యుణ్ణి అరెస్టు చేసేందుకు వీలులేదని స్పీకర్ ప్రకటించిన తరువాత ముఖ్యమంత్రిలేచి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు వారంటుతో పొరపాటుగా అసెంబ్లీ ఆవరణలోకి ప్రవేశించారని తెలిపారు.

ఆంధ్రలో రైల్వే పథకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

రైల్వేమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు తన రైల్వేబడ్జెట్‌ను పార్లమెంటులో ప్రతిపాదించుతూ రాజమండ్రి నుండి పామర్రుగోటవరకూ డబుల్ రైల్వేలైనును నిర్మించదలిచామన్నారు. విజయవాడ - బందరు రైల్వేలైనును పెద్దది చేయడానికి పని ప్రారంభించగలమనికూడా ఆయన తెలియజేశారు.

గూడూరు-విజయవాడలమధ్య జంట రైలుమార్గాన్ని నిర్మించే కార్యక్రమం కూడా ఈ యేడాదిలో కొనసాగగలదన్నారు.

హన్వేట - గుంటకల్ - రేణిగుంట స్టేషన్‌ను అభివృద్ధిచేసే కార్యక్రమం కూడా పొందుపరచబడింది.

బెంగుళూరు ఫ్యాక్టరీ ఉత్పత్తిలో అభివృద్ధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

బెంగుళూరులోని హిందూస్థాన్ మిషన్ టూల్స్ ఫ్యాక్టరీ ఈ యేడాది జనవరిమాసంలో అన్ని రికార్డులనూ మించి ఉత్పత్తి చేసిందనీ నేడు లోక్‌సభలో పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయిషా ప్రకటించగానే సభ్యులంతా వీర్ల హర్షధ్వానాలు చేశారు.

1960 - 61 సంవత్సరాంతానికి ఈ ఫ్యాక్టరీలో వివిధరకాలకు చెందిన 31 యంత్రాలను తయారు చేయాలని లక్ష్యంపెట్టుకున్నాము. కాని గత జనవరి మాసంలోనే తన లక్ష్యాన్ని మాడింతలుగా పెంచి 101 యంత్రాలను తయారు చేయగలిగింది.

మంత్రి: మేనేజిమెంటులో కార్మికులు కూడా భాగస్వాములుగా వుండటం ఈ విజయాన్ని సాధించడానికిగల కారణాల్లో ఒకటని చెప్పగలను. అయితే ఈ విజయసాధనకు ఇతర విధాలైన కారణాలు కూడా ఎన్నో వున్నాయి.

పబ్లిక్ రంగంలో గల అన్ని పరిశ్రమల్లోనూ మేనేజిమెంటులో కార్మికులకు భాగస్వామ్యం కల్పించటం వాంఛనీయమని ప్రభుత్వం గుర్తిస్తున్నది. ఈ పద్ధతిని అనుసరించవలసిందిగా ప్రయివేటు రంగంలోని యజమానులకు కూడా సలహా యివ్వగలమని శ్రీ మనూభాయిషా తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లో రిహాండ్ డామ్ నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

ఉత్తర ప్రదేశ్‌లోని రిహాండ్ డాం నిర్మాణం 1961 సంవత్సరంలో పూర్తవుతుందని కేంద్ర ఇరిగేషన్ మంత్రి నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ డామ్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందన్నారు.

విజయవాడలో సైకిళ్ళ విడిభాగాల ఫ్యాక్టరీ

నెలకొల్పేందుకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 20

సైకిల్ విడిభాగాలను తయారుచేసే ఫ్యాక్టరీ నొకదానిని విజయవాడలో నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని పరిశ్రమలశాఖమంత్రి శ్రీ అనగాని భగవంతరావు గారు నిన్న ఆంధ్రశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

పని నిలుపుదలను మాన్పించడానికి ప్రయత్నం

ప్రభుత్వ కార్యదర్శి శుష్కవాగ్దానం

హైదరాబాద్, ఫిబ్రవరి 20

ఎస్. జి. టి. ల, ఉపాధ్యాయుల, నాలుగోతరగతి ఉద్యోగుల నాయకులు ప్రభుత్వపు ప్రధాన కార్యదర్శి ఆహ్వానంపై నిన్న ఆయనను వెళ్ళి కలుసుకున్నారు.

ఈ నెల 27 వ తేదీని పని నిలుపుదలకు నిర్ణయించుకోవడం తెలివి తక్కువ అని ప్రధాన కార్యదర్శిగారు వ్యాఖ్యానించినట్లు తెలుస్తున్నది. ఆ నిర్ణయాన్ని సూర్చుకొని, ఇక మీదట తీసుకోగల చర్యలకు అనుకూల వాతావరణాన్ని కలిపించవలసిందని ఆయన సలహా నెప్పారని తెలుస్తోంది. సంభాషణల ప్రారంభంలోనే తాను చెప్పేదంతా తన వ్యక్తిగత హోదాలోనే చెబుతున్నట్లు ఆయన స్పష్టం చేశారట.

ఇకమీదట తీసుకోగల చర్యలెలాంటివో కూడా ఆయన మాటల్లో చూచాయగా బయటపడినట్లు తెలుస్తోంది

వేతనాల సంఘం సభ్యులతో వీరికి ఒక సమావేశం ఏర్పాటు చేయడానికి ఆయన తన వ్యక్తిగత పలుకుబడిని ఉపయోగిస్తారట. ప్రస్తుత పరిస్థితిలో ఇటువంటి సమావేశంవల్ల ఉపయోగం ఏమీఉండబోదని చెప్పి ఈసూచనను అంగీకరించేందుకు యస్ జి. టి. ల సుముఖత కనబరచడంలేదు.

ఈ సంభాషణలు ఫలించినట్లు కనబడడంలేదు ప్రధాన కార్యదర్శిని కలుసుకున్న ప్రతినిధివర్గం అభిప్రాయమేమిటో ఇంకా అధికారికంగా వెల్లడి కాలేదు (వి వి)

గత అక్టోబరులో పాకిస్తాన్‌లో ప్రభుత్వం మారిన తరువాత అక్కడనుండి 1111 మంది హిందువులు భారతదేశానికి వలస వచ్చారు

గరుకేసులు, స్టాండులు, మడ్‌గార్డులు, కారియర్‌లు లాంటి విడిభాగాలను ఈ ఫ్యాక్టరీలో తయారు చేస్తారన్నారు

మొత్తం 3, 92, 800 రూపాయల ఖర్చుతో దీనిని నిర్మిస్తారు సాలుసరి ఖర్చులకింద 1,92,800 రూపాయలు ఇస్తుంటారని మంత్రిగారు తెలిపారు.

ఖర్చులలో 75 శాతం కేంద్ర ప్రభుత్వం అప్పుగా ఇస్తుందన్నారు.

ఫ్యాక్టరీ నిర్మాణం గురించిన పని అప్పుడే ప్రారంభ మయిందనికూడా మంత్రిగారు ఉపప్రశ్నలకు జవాబు చెబుతూ తెలిపారు.

విళంబినామ సంవత్సర చాంద్రమాన మాఘమాసం

శుద్ధ త్రయోదశి సా. 4-22

పుష్యమి రా 7-50

చిన్న పరిశ్రమలకు అవకాశం

ది నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వకాంట్రాక్టులను సమకూర్చి చిన్నయూనిట్సుకు సహాయపడును. ఈ సహాయమును ఉపయోగించుకొనుటకు చిన్నయూనిట్సు తమ ఏరియాలోని స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్‌నందు సభ్యులుగా చేరవలెను. అట్లు రిజిస్టర్ కాబడిన యూనిట్లకు డి. జి. యస్. & డి. చే జారీ చేయబడిన టెండరు పెట్లు ఉచితముగా సప్లయి చేయబడును. మరియు కార్పొరేషన్ యొక్క స్కీమునుసరించి కాంట్రాక్టుకు అవసరమయ్యే ముడిపదార్థములపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుగా అప్పులిచ్చును. స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ నుండి సాంకేతిక సహాయము సైతము లభించును.

ప్రకటించినది:
ది నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
ఝాన్సీరాణి రోడ్ - న్యూఢిల్లీ.

కన్నబిడ్డలా ఆదరించి పెంచిన పెంపుడు తల్లిని ఏంపాడని లోకం అరోపిస్తే ఆ మానవుడు ఏంచేస్తాడు?

ఎల్. వి. ప్రసాద్

అనాథ

(హిందీ)

రాజ్‌కపూర్ - నూతన్ - సుభాషిణి - లలితాపవార్ - మోతీలాల్ - హెలెన్

దర్శకత్వం: కృష్ణీకేశ్ ముఖర్జీ సంగీతం: శంకర్ & జైకిషన్

నేడే మ్యాటినీతో ప్రారంభం

విశాఖపట్టణం పూర్ణా థియేటర్‌లో

— పరయక

మీరు మలబార్ గ్లోరీ టాయిలెట్ సబ్బునుఎన్నుకొన్నది చాలమంచిపని

ది పెడిటబుల్ సోప్ వర్క్స్.
కోజికోడ్ —1.

కందరపుల అన్ని నొప్పులకు వాడండి

హక్స్‌లీవారి వింటోజెనో

నడుము నొప్పి. తుంటి నొప్పి. వాతం. నాడీ జబ్బులు. గుండె జబులు వగైరాలకు రామబాణము

కెమిస్టు లందరివద్ద దొరకును
డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కో- (ఆంధ్ర)
విజయవాడ—1
బికిర్‌సాయర్ అండ్ కో.,
(ఇండియా) ప్రైవేట్ లి,
20 అంగప్పనాయక్ వీధి,
మద్రాసు—1

హక్స్‌లీ & కో
(ఇండియా)
బొంబాయి-1

సంపాదకవర్గం: పొట్టూరి హనుమంతరావు, (అధ్యక్షులు) కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ